# వైఎస్ఆర్-అన్నమయ్య



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



ఆదివారం 06 జూలై 2025


## జాతీయ లోక్ అదాలత్ లో 210 కేసులు పరిష్కారం

రాజంపేట, జూలై5 ప్రభాతవార్త

రాజంపేట కోర్ట్ ఆవరణలో శనివారం జరిగిన జాతీయ అదాలత్ కార్యక్రమంలో ద్వారా 210 కేసులు పరిష్కరించినట్లు రాజంపేట మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఇందులో సివిల్ కేసులు ఆరు కాగా క్రిమినల్ కేసులు 204 అని తెలిపారు. ఈ కేసులో పరిష్కారం ద్వారా కక్ష దారులకు 62 లక్షల24 వేల 466 రూపాయలు చెల్లించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ కేశవ, జూనియర్ సివిల్ జడ్జ్ రాజన్ ఉదయ ప్రకాష్, రాజంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పి హనుమంత నాయుడు, పి పి టి రామకృష్ణ, ఏజిపి మోనిక, పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.




## గాయపడిన జింకను కాపాడిన పశు వైద్య సిబ్బంది.

తంబళ్లపల్లె జూలై 5 ప్రభాతవార్త ః



కుక్కల దాడిలో గాయపడిన జింకను పశువైద్య సిబ్బంది ఆదుకున్న సంఘటన మండలంలో వెలుగు చూసింది. మండల శివార్లలోని బండ్రేవు తంబళ్లపల్లె రహదారి వద్ద ఓ జింక కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి నడవలేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్న సంఘటన తెలుసుకున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాజారామ్ మరియు సిబ్బంది తంబళ్లపల్లె పశువైద్యురాలు ఇందు కు తెలియజేశారు, ఆమె తన సిబ్బంది తో జింకకు ప్రాథమిక చికిత్స నిర్వహించి మెరుగైన చికిత్సల కోసం మదనపల్లి పశువైద్య కేంద్రానికి తరలించడానికి సహకరించింది. సకాలంలో జింకకు వైద్యం చేసి ప్రాణాలు కాపాడిన వైద్యురాలు ఇందు, ఫారెస్ట్ అధికారి రాజారాం సిబ్బందికి గోపి దిన్ని నల్లగుండ్ల మల్లికార్జున రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## బంగారు కుటుంబాల అవసరాలను బట్టి మార్గదర్శులతో లింక్ చేయాలి

రాయచోటి, జూలై 05 ప్రభాత వార్త

బంగారు బంగారు కుటుంబాల అవసరాలను బట్టి మార్గదర్శులతో లింక్ చేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి సూచించారు. శనివారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ హాల్లో పేదరికం లేని సమాజంపి4 కార్యక్రమం పై జిల్లా అధికారులు ఎంపీడీవోలు నియోజకవర్గ ప్రత్యేక అధికారులు తదితరులతో జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరిల ఆధ్వర్యంలో ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి మంత్రివర్యులు వర్చువల్ గా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ 2047 లో భాగంగా పి4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) కార్యక్రమంలో బంగారు కుటుంబాలను మార్గదర్శులతో లింక్ చేయడం ద్వారా పేదరికం లేని సమాజం నిర్మించబడుతుందన్నారు. ఈ కార్యక్రమం ప్రపంచంలోనే వినూత్నమైనదని దీర్ఘకాలంలో దీని ఫలితాలు ఎన్నో చూడబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న ఎన్నారైలు కాంట్రాక్టర్లు పారిశ్రామికవేత్తలు తదితరులను మార్గదర్శకులుగా తీసుకుని అట్టడుగున ఉన్న 20 శాతం మంది బంగారు కుటుంబాలతో లింక్ చేయబోతున్నామని పేర్కొన్నారు. బంగారు కుటుంబాలకు అవసరానికి తగినట్లుగా మార్గదర్శులను ఎంపిక చేసుకొని లింక్ చేయాలని అధికారులకు సూచించారు. జిల్లా ఇన్చార్జి మంత్రిగా తన సహకారం ఎప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన నుండి పుట్టిన పి 4 కార్యక్రమంలో సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న 10 శాతం మంది అట్టడుగునున్న 20 శాతం మందిని దత్తత తీసుకొని వారి అభ్యున్నతికి పాటుపడనున్నారు. అన్నమయ్య




జిల్లా వ్యాప్తంగా 66,024 బంగారు కుటుంబాలను గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా గుర్తించామన్నారు. 2029 కల్లా పేదరికం లేని స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించడమే లక్ష్యంగా అధికారులు మరియు సిబ్బంది పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్గదర్శకులను బంగారు కుటుంబాలతో లింక్ చేసి బంగారు కుటుంబాలకు మార్గదర్శి చేయూత ఇచ్చి వారి అభ్యున్నతికి పాటుపడేలా చేయాలన్నారు. ఆర్థిక సహాయం చేయలేని వారు మాట సాయం లేదా చదువు చెప్పించడం లేదా అవకాశాలను చూపించడం ద్వారా బంగారు కుటుంబాలకు చేయూతనివ్వచ్చని ఈ దిశగా మార్గదర్శకులను ఎంపిక చేయాలని అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్, డిఆర్ఓ మధుసూదనరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, యూనిట్ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిపోతున్న అడవి సంపద

పట్టించుకోని రెవెన్యూ అధికారులు



శెట్టివారిపల్లి అడవిలో కొయ్యలను డంపింగ్ చేసిన దృశ్యం.

గుర్రంకొండ, జులై 5, ప్రభాతవార్త

మండలంలోని శెట్టివారిపల్లిలో అడవి సండ్ర కొయ్యలు యధేక్షగా తరలిపోతున్నాయి. శుక్రవారం స్థానికులు సమాచారమిచ్చినా రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదని స్థానికులు ఆవేదనకు గురవుతున్నారు. సుమారు కొన్ని నెలలుగా ఈ అడవి సంపదను పెద్ద లారీలలో ఎక్స్ పోర్ట్ చేస్తున్నట్లు స్థానికులు తెలిపారు. ఓ వారం రోజులుగా ఈ కొయ్యలను కొట్టి ఓచోట డంప్ చేసి ట్రాక్టర్లతో లారీలకు లోడ్లు చేస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం 11 గంటల ప్రాంతంలో ఈ కొయ్యలను తరలిస్తుండగా రెవెన్యూ అధికారులు చూసినా చూడనట్లు వ్యవహరించారని స్థానికులు ఆంక్షళన చెందుతున్నారు. ఈ కొయ్యలను ఎక్కడికి తరలిస్తున్నారని స్థానికులకు సైతం తెలియరాలేదని ఆవేదన చెందుతున్నారు. చూడడానికి సిరిగంధంలా వున్నాయని అయితే వాటిని సుదూర ప్రాంతాలకు తరలిస్తున్నారని చెబుతున్నారు. ఇకనైనా అక్రమ కలపని నరికివేయకకుండా రెవెన్యూ అధికారులు చూడాలని స్థానికులు కోరుతున్నారు.



డంపింగ్ చేసిన కొయ్యలను ట్రాక్టర్ల ద్వారా లారీలకు చేరవేస్తున్న దృశ్యం.

## వారాహిమాతకు మిరపకాయలతో హోమం

అయ్యప్ప ఆలయంలో ఘనంగా వారాహి పూజలు

రాజంపేట, జూలై5 ప్రభాతవార్త



రాజంపేట పట్టణం జాతీయ రహదారిలోని మణికంఠనగర్‌లో వెలిసిన అయ్యప్ప ఆలయంలో వారాహి నవరాత్రి వేడుకలు శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ముగింపు వేడుకల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారాహిమాతను అత్యంత సుందరంగా అలంకరించారు. శ్రీ చక్ర పూజలు కూడా చేశారు. వారాహి మతకు ప్రత్యేక అభిషేకాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారాహిమాతకు అత్యంత ప్రశస్తమైన మిరపకాయలతో హోమం ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. వట్టి మిరపకాయలతో హోమం నిర్వహించారు. వారాహిమాత పూజల్లో మహిళలు పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి ఆలయంలో జరుగుతున్న స్వామి పున:ప్రతిష్ట మండల పూజా మహోత్సవ వేడుకలను కూడా ఘనంగా నిర్వహించారు. స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గురుస్వామి కొండా సత్యనారాయణ, ఆలయపురోహితుడు రాఘవేంద్రశర్మ, ధర్మకర్తల మండలి అధ్యక్షుడు పాల ప్రకాష్, ధర్మకర్తల మండలి సభ్యులు దాము ఆచారి, ఆదినారాయణ, గురుస్వాములు వెంకటసుబ్బయ్య, రమేష్, పలువురు భక్తులు పాల్గొన్నారు.



## ఏపీఎస్ ఆర్టీసీఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

కడప జూలై 5 ప్రభాతవార్త

ఏపీఎస్ ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని రెండు రోజులుగా కడప ఆర్టిసి గ్యారేజీ ఎదురుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి వెంకట నరసయ్య ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగినది ఈ ధర్నా కార్యక్రమానికి ఆర్టీసీ ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొన్నారు ఈ ధర్నా కార్యక్రమంలో జి వెంకట నరసయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విభజన సమయములో విభజిత ఆంధ్రప్రదేశ్ లోని ఏపీఎస్ఆర్టీసీలో 62000 మంది ఉద్యోగులు ఉండేవారని ఆ తర్వాత ప్రభుత్వంలో విలీనమై ఏపిపిటీడీ గా మారిన నేటికి ఒక్క ఉద్యోగానికి కూడా ఆర్టీసీలో డైరెక్ట్ రిక్రూట్మెంట్ జరపక పోవడం వలన వివిధ రూపాలలో రిటైర్మెంట్ వలన దాదాపు 16 వేల మంది తగ్గిపోయి ప్రస్తుతం 46 వేల మంది ఉద్యోగులు మాత్రమే ఉన్నారని ఉన్న ఖాళీలలో కనీసం 10,000 మందిని ఆర్టీసీలో కొత్తగా నియామకాలు చేపట్టి ఖాళీలను భర్తీ చేసి తద్వారా సంస్థను బలోపేతం చేయాలని అలాగే ఆర్టీసీ ఉద్యోగులకు ఆరేళ్లుగా పెండింగ్లో ఉంచిన సుమారు 3000 మంది పదోన్నతులకు వెంటనే అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా విలీనానికి ముందున్న ఇన్సెంటివ్ స్కీమ్స్ అన్ని యధావిధిగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సర్క్యులర్ నెంబర్1/2019 యధావిధిగా అమలు జరిగేలా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని పెండింగ్ డిఏ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారుఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత ప్రయాణ పథకం అమలు చేయుటకు సిద్ధమవుతున్నదని ఇప్పుడున్న కొద్దిపాటి బస్సులతో ఈ పథకం సక్రమంగా అమలు చేయుటకు సాధ్యపడదని కనీసం మూడు వేల కొత్త బస్సులు కొనుగోలు చేసి సంస్థ అభివృద్ధికి తోడ్పాటు అందించి ప్రయాణికులకు భద్రతతో పాటు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వెంకట నరసయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. వెంకట నరసయ్య జోనల్ కమిటీ మెంబర్ వివి రెడ్డి జిల్లా కార్యదర్శి ఏ ఆర్ మూర్తి రీజనల్ ట్రెజరర్ ఆర్ బి ఎస్ .మన్యం కడప డిపో ప్రెసిడెంట్ ఈ రాము కార్యదర్శి జి.బాల వెంకటేష్ ట్రెజరర్ ఏ. శ్రీనివాసుల రెడ్డ వినోద్ కుమార్ బాబు శారద మస్తానమ్మ లక్ష్మీదేవి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## క్రీడలతో మానసిక ఉల్లాసం

ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



క్రికెట్ బ్యాట్‌తో ఆడుతున్న ఎమ్మెల్యే

మదనపల్లె, జులై 5 ప్రభాతవార్త :

క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు, శారీరక దృడత్వం ఏర్పడుతుందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శనివారం కదిరిరోడ్డులోని టిప్పుసుల్తాన్ మైదానం నందు జేసిబి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జహన్న యువసేన క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే క్రికెట్ బ్యాట్ పట్టి ఆట ఆడారు. బౌలర్ వేసిన బంతికి ఎమ్మెల్యే ఫోర్ కొట్టి అందరిని ఆశ్చర్యపరిచారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిరోజూ ప్రతి ఒక్కరూ యోగాతో పాటు క్రీడలను కూడా అలవాటు చేసుకోవాలన్నారు. క్రీడలు ఆడడం వల్ల మనసు ఉల్లాసంగా ఉంటుందన్నారు. ఉదయం వాకింగ్ చేయడం వల్ల కూడా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. టిప్పుసుల్తాన్ మైదానంలో జేసిబి మధు క్రికెట్ టోర్నమెంటు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్

రాయచోటి, జులై 05 ప్రభాతవార్త



ఈ నెల 10న జిల్లా వ్యాప్తంగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ ను నిర్వహిస్తున్నామని, తల్లి పేరుతో ప్రతి విద్యార్థితో మొక్క నాటించడం ద్వారా తల్లిదండ్రుల పట్ల మరియు పర్యావరణం పట్ల బాధ్యత పెంపొందితాయని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పాత్రికేయ సమావేశంలో పేర్కొన్నారు. శనివారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఈనెల 10న నిర్వహించబోయే మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ పై పాత్రికేయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో మెగా పేరెంట్స్ టీచర్ మీట్ నిర్వహించడం జరుగుతోందని, ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు మరియు కళాశాలలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం పిల్లల తల్లిదండ్రులను పాఠశాలలతో సమన్వయం చేసి విద్యార్థులను అన్ని రకాలుగా తీర్చిదిద్దడం అన్నారు. విద్యార్థినీ విద్యార్థుల యొక్క బాధ్యత కేవలం పాఠశాలలదే కాదని వారి తల్లిదండ్రులు కూడా వారి పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థుల యొక్క ప్రోగ్రెస్ రిపోర్టులను తల్లిదండ్రులతో చర్చించడం జరుగుతుందన్నారు మీట్ జరగబోయే రోజున ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపులో భాగంగా... విద్యార్థులందరూ తమ తల్లిదండ్రులకు నమస్కరించి అమ్మ పేరు మీద చెట్టు నాటే కార్యక్రమాన్ని చేపడతామన్నారు. దీని ద్వారా పిల్లల్లో చిన్ననాటి నుండే పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు చేస్తున్నామని తెలిపారు. పాఠశాలల వారీగా ప్రజాప్రతినిధులు, పూర్వపు విద్యార్థులు, పాఠశాల కమిటీలు, దాతలు,తల్లిదండ్రులు భాగస్వాములై పిల్లల భవిష్యత్తుకు నూతన బాటలు వెయ్యాలని కోరారు. విద్యార్థుల అభ్యున్నతే ధ్యేయంగా నిర్వహించే మెగా పేరెంట్ టీచర్స్ మీట్స్ నిర్వహణ విజయవంతంగా జరిగేలా చూడాలని అందుకు మీడియా కూడా ప్రధాన పాత్ర పోషించాలని కోరారు. ఈ సమావేశంలో మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్, పాఠశాల విద్యాశాఖ ప్రతినిధి జనార్ధన్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవి, తదితరులు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్‌టీచర్స్ మీట్ సమావేశాలు

కడప కలెక్టరేట్, జులై 05 ప్రభాతవార్త

ఈ నెల 10వ తేదీన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని వీసీ హాల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ సమావేశాలపై జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో కలసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు పాల్గొన్నారు. విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా "మెగా పేరెంట్ టీచర్ మీట్" కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రధాన్యతతో నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల్లోనూ, కళాశాలలోనూ మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ ఈనెల 10వ తేదీన నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులతో వన్‌టు వన్ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో విద్యార్థుల యొక్క మానసిక, సామాజిక స్థితి, ప్రవర్తన, అభ్యసన సామర్థం.. గురించి సంబందిత క్లాస్ టీచర్ లేదా హెడ్ మాస్టర్ లతో పేరెంట్స్ చర్చించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధి బాధ్యత కేవలం పాఠశాల ఉపాధ్యాయులదే కాకుండా తల్లిదండ్రులది కూడా ప్రధాన భూమిక బాధ్యత అన్న విషయాన్ని ఇందులో తెలియజేయడం జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థికి చాలా వివరణాత్మకంగా ఆ విద్యార్థి యొక్క 6 నెలల అభివృద్ధికి సంబంధించి హోలిస్టిక్ రిపోర్టుని కుడా అందివ్వడం జరుగుతుందన్నారు. పాఠశాల అభివృద్ధికి పేరెంట్స్ కమిటీ, టీచర్స్ మీటింగ్ చాలా ఉపయోగపడుతుందన్నారు. పాఠశాల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలంటే.. పేరెంట్స్ కమిటీలతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు భాగస్వామ్యం కావలి అన్నారు. పాఠశాలలో సాధించిన ప్రగతి విద్యార్థుల అభ్యున్నతికి ఈ పేరెంట్స్ టీచర్స్ మెగా ఈవెంట్లు దోహదపడతాయని తెలిపారు. ఆరోజు పాఠశాల కళాశాలలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అదే విధంగా ఆరోజు పాఠశాలల్లో మిడ్ డే మీల్ ఆరోజు మెనూ ప్రకారం తల్లిదండ్రులకు వడ్డించడం జరుగుతుందన్నారు. మిడ్ డే మీల్‌లో విప్లవాత్మక మార్పులు జరిగాయని రాష్ట్రంలో మొదటి సారి స్మార్ట్ కిచెన్ ను సికేదిన్నే, జమ్మలమడుగులో త్వరలో ఏర్పాటు కాబోతున్నాయని తెలిపారు. నాలుగవ తరగతి పైబడిన విద్యార్థులందరూ తమ తల్లిదండ్రులకు నమస్కరించి అమ్మ పేరు మీద చెట్టు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. లీప్ యాప్ ద్వారా విద్యార్థులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత గ్రీన్ పాస్ పోర్టు పొందే విధంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దీని ద్వారా పిల్లల్లో చిన్ననాటి నుండే పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు చేస్తున్నామని తెలిపారు. జులై 10వ తేదీన ఉదయం చెట్లు నాటే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఆయా పాఠశాలల వారీగా ప్రజాప్రతినిధులు, పూర్వపు విద్యార్థులు, పాఠశాల కమిటీలు, దాతలు,తల్లిదండ్రులు భాగస్వాములై పిల్లల భవిష్యత్తుకు నూతన బాటలు వెయ్యాలని కోరారు. విద్యార్థుల అభివృద్దే ధ్యేయంగా నిర్వహించే మెగా పేరెంట్ టీచర్స్ మీట్స్ నిర్వహణ విజయవంతంగా జరిగేలా చూడాలని అందుకు మీడియా కూడా ప్రధాన పాత్ర పోషించాలనీ కోరారు.




## జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు రాజీ చేసుకోవచ్చు

నిమ్మనపల్లె, జులై 5 ప్రభాతవార్త :

లోక్‌అదాలత్‌లో కేసులు రాజీ చేసుకోవచ్చునని నిమ్మనపల్లె ఎస్ఐ తెలి పారు. అదాలత్‌పై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జా తీయ లోక్ అదాలత్‌లో నిమ్మనపల్లె మండల పిఎస్ పరిధికి చెందిన కేసు లు ఇరు పార్టీలతో మాట్లాడి రాజీ చేయడం జరిగిందన్నారు. ఇంకా ఇలాంటి కేసులు ఉంటే రాజీ కావచ్చునని ఎస్ఐ తెలిపారు. ఎలాంటి కేసులైనా లోక్, జాతీయ అదాలత్‌లో కేసులుపై ఇరువర్గాలు రాజీ పడవచ్చుచని తెలిపారు.

## రోడ్డు మరమ్మతులకు ఎంపీ నిధులు 20 లక్షల మంజూరు

సుండుపల్లె, జులై 05,ప్రభాతవార్త :

మండల పరిధిలోని ముడుంపాడు పంచాయతీ పెద్దపల్లి దగ్గర ఉన్న కా జ్వే రోడ్డు మరమ్మతులకు 20 లక్షల రూపాయలు నిధులు మంజూరు అయి నట్లు రాయచోటి మాజీ సమితి అధ్యక్షుడు డాక్టర్ జనార్దన్ రెడ్డి తెలియ జేశారు. గతంలో పింఛా ప్రాజెక్టు కొట్టుకుపోయినప్పుడు కాజ్వే దెబ్బతి నడంతో రోడ్డుకు మరమ్మతులు కు నిధులు మంజూరు చేయాలని డాక్టర్ జ నార్దన్ రెడ్డి వైఎస్ఆర్సిపి రాజ్యసభ సభ్యుడు రఘునాథ్ రెడ్డికి సూచిం చడంతో ఆయన ఎంపీ నిధులలో 20 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. దీంతో రోడ్డు పనులు ప్రారంభిస్తారని ఆయన తెలియజేశారు.

## శ్రీ కైవల్య సత్సంగ్ 15వ శ్రీ గురుపూజ వార్షికోత్సవములు

ప్రొద్దుటూరు అర్బన్, జూలై 5 ప్రభాతవార్త:

శ్రీ కైవల్య సత్సంగ్ 15వ వార్షికోత్సవముల సందర్భముగా లైట్వాలెమ్ సెంటర్‌లోని శ్రీ కైవల్య సత్సంగ్ ఎమ్ వివిఎస్ ధ్యాన మందిరము నందు ఆషాఢ శుద్ధ ఏకాదశి అనగా 6725 నుండి 107 25వరకు 5 రోజులపాటు గురుపూజ ఉత్సవములు జరుగునని శ్రీ కైవల్య సత్సంగ్ శిష్య బృందము ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయము 8 30గం నుండి 1గం వరకు,సాయంత్రము 5 గం నుండి 8గం,వరకు శ్రీ కైవల్య సత్సంగ్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ కైవల్య తీర్థ స్వామి వార్లు,గురుమాత, మాతృశ్రీ జ్ఞానేశ్వరమ్మ వార్లు గురువుల విశిష్ఠత గురించి, ఉపనిషత్తుల సారాంశములపై కూలంకశముగా 5రోజులు ఉపన్యసిస్తారు.శిష్య బృందము సభ్యులు తాము గురువుల ద్వారా స్వీకరించిన జ్ఞానమును తెలియ చేస్తారు. శ్రీ శంకర భగవత్పాదులు రచించిన గురుపాదుకాస్తవము, గురోరష్టకము,గురుపాదుకా స్తోత్రము,దక్షిణా మూర్తి స్తోత్రము, గురు గీతా, అమృత బిందూపనిషత్,మొదలగునవి 5 రోజులు పారాయణము, ధ్యానము,ఉపన్యాసములు ఉంటాయి.7 7 25న మూల గురువులైన శ్రీ వేదాంతం లక్ష్మణాచార్యల 50వ ఆరాధన ఉత్సవముల సందర్భముగా గురువు ధ్యాన సూక్ష్మాలు అనే చిరు పుస్తకము శ్రీ కైవల్య తీర్థ స్వామి వార్ల స్వహస్తాలతో ఆవిష్కరించబడును. గురువు శిష్యబృంద సభ్యులు ఆదోని, ఎమ్మిగనూరు, కర్నూలు, నంద్యాల, రేపల్లె నుండి గురు పూజ వార్షికోత్సములను ఘనముగా నిర్వహించుటకు వస్తున్నారు. శ్రీ వేదవ్యాస మహా ర్షుల స్మృతి చిహ్నాముగా ప్రతి సంవత్సరం ఆషాఢ మాస గురు పౌర్ణమి సందర్భముగా గురు పూజ ఉత్సములను నిర్వహిస్తారు.

## కోదండ రామునికి పట్టు వస్త్రాలు సమర్పణ

సిద్ధవటం జూలై5 ప్రభాత వార్త:

మండల కేంద్రమైన సిద్ధవటం దిగువపేట గ్రామంలో వెలిసిన శ్రీ కోదండరామయ్య ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఘనంగాజరిగాయి గ్రామానికి చెందిన అక్కి శెట్టి, వెంకటరత్నం, ధర్మపత్ని, కృష్ణవేణి, కుటుంబ సభ్యులు స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు ఈ సందర్భంగా వేద పండితుడు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ స్వామివారికి గణపతి పూజ, పుణ్యాహవచనం, కలిశ స్థాపన, అభిషేకాలు, ప్రత్యేక పూల అలంకరణ, మంగళ హారతి వంటి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు గ్రామానికి చెందిన అకిశెట్టి, వెంకటరత్నం, కుటుంబ సభ్యులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు అని పండితుడు శ్రావణ్ కుమార్ తెలిపారు.

# అర్ధాంతరంగా ఆగిపోయిన రోడ్డు పనులు



**వేంపల్లె: జూలై 05 (ప్రభాత వార్త):**

పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుంది వేంపల్లి మేజర్ గ్రామ పంచాయతీ పరిస్థితి అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ధ్వజమెత్తారు. వేంపల్లిలో అర్ధాంతరంగా ఆగిపోయిన రోడ్ల విస్తరణ, భూగర్భ డ్రైనేజ్ పనులను శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ పులివెందుల నియోజక వర్గం నుండి మాజీ ముఖ్య మంత్రి జగన్ శాసన సభ్యునిగా ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ నియోజక వర్గం లోని సమస్యలు సుడిగుండంలో కొట్టు మిట్టాడు తున్నాయన్నారు. జగన్ పట్టించుకోరు, కూటమి ప్రభుత్వమూ పట్టించుకోదు. ఇది పులివెందుల నియోజక వర్గ ప్రజల పాలిట శాపమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆగిపోయిన పనులు పునః ప్రారంభించాలని, త్వరగా పూర్తి చేయాలని తులసి రెడ్డి స్థానిక కూటమి నేతలకు, అధికారులకు, కలెక్టర్ కు ప్రభుత్వ పెద్దలకు తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. అనంతరం రోడ్డు పక్కన కొబ్బరి చెట్టు నాటి కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న స్కూల్ అధినేత



**వేంపల్లి: జూలై 04 (ప్రభాత వార్త):**

గురువారం రాత్రి వేంపల్లి మండలం తాళ్లపల్లి సమీపంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శివానందరెడ్డికి 50 వేలు ఆర్థిక సాయం నారాయణ స్కూల్ కరస్పాండెంట్ కొట్టే.నారాయణరెడ్డి అందజేసి తన గొప్ప తనాన్ని చాటుకున్నారు. గురువారం రాత్రి తాళ్లపల్లి సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని బాసం గంగరాజు మృతి చెందగా బైక్ పై ఉన్న మరో వ్యక్తి శివానందరెడ్డి కి తీవ్ర గాయాలు కావడంతో కడపలోని ఓ ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న వేంపల్లె లో ఉన్న నారాయణ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ కరస్పాండెంట్ నారాయణరెడ్డి మంచి మనసుతో స్పందించి శివానందరెడ్డి తల్లి రవణమ్మ ను పిలిపించి తన కుమారుని వైద్యం ఖర్చులకు గాను తనవంతుగా 50 వేల రూపాయలు నగదును ఆమెకు అందించారు.

# 200క్వింటాళ్లు జనుములు మంజూరు

**దువ్వూరు, జూలై 05, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కేసీ కెనాల్ ఆయకట్టు పరిధిలో వరి సాగు చేసే రైతులకు పచ్చి రొట్టె విత్తనాలు అవసరం అయినందన మండలానికి 200క్వింటాళ్ల జనుములు కేటాయించారని మండల వ్యవసాయ అధికారి అమర్‌నాథ్ రెడ్డి తెలిపారు. గతంలో 5గ్రామాలకు 200క్వింటాళ్ల జీలుగలు పంపిణీ పూర్తి చేశామన్నారు. ప్రస్తుతం జీలుగలు లేకపోవడంతో ప్రభుత్వం జనుములు కేటాయించిందని తెలిపారు. ఇవి రైతు సేవా కేంద్రాల్లో ఉన్నాయని కేజీ ధర సబ్సిడీ పోనూ 54రూపాయల 50పైసలు ఉంటుందన్నారు. అవసరం అయిన రైతులు రేతుసేవా కేంద్రాల వద్దకు వెళ్లి తీసుకోవచ్చని పేర్కొన్నారు.

# 8లోగా ధరఖాస్తు చేసుకోవాలి

**దువ్వూరు, జూలై 05, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన దువ్వూరులో దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు దువ్వూరుకు సంబంధించి 2ఆశా కార్యకర్తల పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటని 8వ తేదీలోగా ధరఖాస్తు చేసుకోవాలని వైద్యాధికారి సురేష్ బాబు తెలిపారు. దువ్వూరు సచివాలయంలో 1, రెండవ సచివాలయంలో 1పోస్టు ఖాళీగా ఉన్నాయని వీటికి 25సంవత్సరాల నుండి 45సంవత్సరాలలోపు మహిళలు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. 10వ తరగతి పాసై ఉండాలని తెలిపారు. అన్ని పత్రాలతో ఈ నెల 8వ తేదిలోగా దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇవ్వవలసిందిగా ఆయన కోరారు.

# పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి నరసింహులు



నిరసన తెలుపుతున్న దృశ్యం

**మదనపల్లె, జులై 5 ప్రభాతవార్త :**

పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్.నరసింహులు డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు మదనపల్లె ఎస్‌పిడిసిఎల్ కార్యాలయం నందు సిపిఐ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదికాలంలో విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రూ.15.485కోట్లు ప్రజలపై భారం మోపిందన్నారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యుత్ చార్జీల పెంపుదలను తీవ్రంగా వ్యతిరేకించారని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ప్రజలు అడ్డుకోవాలని పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. ఆదానితో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గతంలో ఇచ్చిన హామీలన్ని మరిచిపోయిందన్నారు. ఏడాదికాలంలో నాలుగు సార్లు విద్యుత్ చార్జీలు పెంచారన్నారు. ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను, స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యవర్గసభ్యులు సాంబశివ, నియోజకవర్గ కార్యదర్శి కె.మురళి, తిరుమలప్ప, దేవా, ముబారక్, రాద, వాసు, సాంబశివ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ముదివేడు టోల్‌ప్లాజా వద్ద రోడ్డుప్రమాదం

## ఆరుగురుకి తీవ్రగాయాలు-ముగ్గురి పరిస్థితి విషమం

**కురబలకోట, జులై 5 ప్రభాతవార్త :**



ప్రమాదం జరిగిన దృశ్యం

అన్నమయ్య జిల్లాలోని కురబలకోట మండలం, ముదివేడు టోల్‌ప్లాజా వద్ద శనివారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. ఇందుకు సంబంధించిన పోలీసుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. మండలంలోని ముదివేడు టోల్‌ప్లాజా వద్ద గొర్రెల లారీ బైకును ఢీ కొంది. ఈ ప్రమాదంలో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. గొర్రెల సంతలో గొర్రెలు అమ్ముకొని టెంపులో పెద్దమండ్యం మండలం ముసలికుంటకు వెలుతుండగా టోల్‌ప్లాజా సమీపంలో ఎదురుగా వచ్చిన బైక్‌ను బొలెరో ఢీ కొని బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆరుగురు తీవ్రంగా గాయపడగా వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. బాధితులను కురబలకోట 108, టోల్‌ప్లాజా సిబ్బంది మనోహర్ తదితరులు మదనపల్లెలోని జిల్లా ఆసుపత్రికి తరలించారు.

# 9న సమ్మె విజయవంతం చేయాలి



**లక్కిరెడ్డిపల్లి జూలై 5 ప్రభాతవార్త**

లేబర్ కోడ్ లను రద్దు చేయాలని జులై 9న దేశవ్యాప్తంగా జరిగే కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు సుకుమారి తెలిపారు శనివారం స్థానిక బాల సదనంౣ అంగన్వాడి కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కనీస వేతనాలు చట్టం అమలు చేయాలని, కార్మికుల పోరాటాల ద్వారా సాధించిన కార్మిక చట్టాలను యాజమాన్యాలకి అనుకూలంగా మార్పులు చేసే చర్యలు విరమించాలని సమాన పనికి సమాన వేతన చట్టం అనేక కార్మిక చట్టాలను తొలగించడం దుర్మార్గమన్నారు. కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం దొంగచాటుగా కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ కింద మార్చి వాటిని అమలు చేయడం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. దీనిని నిరసిస్తూ దేశంలో ఉన్న అన్ని కార్మిక , రైతు సంఘాలు జులై 9 తేదీన దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయి. సమ్మెను జయప్రదం చేయాలని, అసంఘటితరం కార్మికులకు సమగ్రచట్టం ఫార్మా ఎస్. ఈ. జెడ్ లో పరిశ్రమలలో భద్రత ప్రమాణాలు అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సంఘ నాయకురాలు ప్రభావతి ఓబులమ్మ శారద, రుక్మి, మనీ, శైలజ మల్లిక, అయిషా, రత్నమ్మ, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పేకాటరాయుళ్ళు 8మంది అరెస్టు

**నిమ్మనపల్లె, జులై 5 ప్రభాతవార్త :**

నిమ్మనపల్లె మండలం కొండయ్యగారిపల్లె సమీపంలో పేకాట ఆడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకొన్నట్లు ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు. వీరితో పాటు రూ.6,600స్వాధీనం చేసుకొన్నామన్నారు.

# నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

**నిమ్మనపల్లె, జులై 5 ప్రభాతవార్త :**

నిమ్మనపల్లె మండలంలో నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మండలంలోని కొండయ్యగారిపల్లెలో అల్లాభక్షు(36) నాటుసారాను అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు అతినిని అరెస్టు చేసి అతని వద్దనుంచి 10లీటర్లు నాటుసారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# ఎన్సిడి సర్వేపై ఆరోగ్య సిబ్బంది ర్యాలీ




వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న వైద్య అధికారులు

**కె.వి పల్లె జూలై 5 ప్రభాతవార్త:**

గ్రామాల్లో దీర్ఘ కాలికా వ్యాధులపై సర్వే నిర్వహించాలని కడప రిమ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.పవన్ కుమార్ అన్నారు.ఈ రోజు తువ్వపల్లి విలేజ్ క్లినిక్ ని తనిఖీ చేశారు. ఎన్సిడి 3.0 పై ఆరా తీశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘ కాళికా సంక్రమణ వ్యాధులైన రక్తపోటు,షుగర్, క్యాన్సర్, తదితర వ్యాధి గ్రస్తులను గుర్తించలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డా.హరి, సిహెచ్‌ఓ హేమలత,రమణ,ఎన్సిడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వైద్య అధికారులు

**కె.వి పల్లి జూలై 5 ప్రభాతవార్త :**

మండలంలోని గ్యారంపల్లి జూనియర్ కళాశాల నందు సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్యారంపల్లి ప్రాథమిక కేంద్రం నుండి గ్యారంపల్లి ఏపీ ఆర్ జె సి కాలేజ్ విజిట్ చేయడానికి డా.రమేష్ రెడ్డి, ఫార్మసీ ఆఫీసర్ గంగాధర,ఏ యన్ యం శోభ,మెడికల్ క్యాంపు కండక్ట్ చేసి,సీజనల్ డిజిసెస్,పర్సనల్ హైజిన్నిక్ హెల్త్ ఎడ్యుకేషన్,మలేరియా,డెంగీ వంటి వ్యాధుల గురించి అవగాహన కల్పించడం జరిగింది.ముఖ్యంగా స్కాబిస్, హ్యాండ్వాష్ గురించి అవర్నెస్ కల్పించడం జరిగింది.

# మతసామరస్యానికి ప్రతీక మొహర్రం

**కాశీనాయన జూలై 05 ప్రభాతవార్త**

హిందువులు ముస్లింలు భారీ నిర్మాణంతో నిర్మించడం గ్రామస్తులను అభినందిచారు: ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు లేకుండా పండుగను ఘనంగా జరుపుకోవలన్నారుకాశినాయన జులై 04హిందూ ముస్లింల మతసామరస్యానికి ప్రతీక జరుపుకునే పండుగ మొహర్రం అని పోరుమామిళ్ళ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు తెలిపారు. కలసపాడు మండలం ఎగువ రామపురం గ్రామం నందు నూతన పునర్మించిన పీర్ల చావిడిని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో పోరుమామిళ్ళ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు మాట్లాడుతూ పూర్వకాలం నుంచి హిందూ ముస్లింలు కుల మతాలకతీతంగా జరుపుకునే మొహరం పర్వదినానికి గ్రామాల్లో ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. హిందూ ముస్లింలు బాయి . . బాయి . . అంటూ మొహరం పర్వదినంలో పాల్గొని పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ముస్లింలకు సంబంధించి ఏ పర్వదినానికి లేనివిధంగా మొహరం (పీర్ల పండుగ) ల్లో హిందువులు పెద్ద ఎత్తున పాల్గొనడం ప్రతీకగా నిలుస్తుందన్నారు. హిందువులు ముస్లింలు కలిసి భారీ ఖర్చుతో అత్యంత సుందరంగా నూతన పున నిర్మించినందుకు గ్రామంలోని ప్రజలను అభినందించారు. శుక్రవారం ఎగువ రామపురం కమిటీ ఆధ్వర్యంలో కందూరును (గ్రామస్తుల ఆధ్వర్యంలో ఉచిత భోజనం ఏర్పాటు చేశారు) చుట్టు పక్కల గ్రామస్తుల అందరు నూతన పున నిర్మించిన పీర్ల చావిడిని చూడటానికి అధిక సంఖ్యలో వచ్చినటువంటి ప్రజలకు బోజన వసతిని కల్పించారు. గ్రామములో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రజలు పీర్ల పండగను ఘనంగా జరుపుకోవాలన్నారు. గ్రామస్తులు ప్రతి గుడి దగ్గర సి సి కెమరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 7 వ తేది చిన్న సర్గస్, 8 వ తేది పగలు సర్గస్, 9 వ తేది పెద్ద సర్గస్ 10 వ తేది పీర్లు నీళ్లలోకి వెళ్తాయి అని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలస పాడు ఎస్సై , తిమోతి , పోలీసు సిబ్బంది , టిడిపి నాయకులు బాసిరెడ్డి వీర రెడ్డి , నాయబ్ రసూల్ , ( మాజీ డీలర్ ) నాయబ్ (మాజీ ఆర్మీ) , టిడిపి సీనియర్ నాయకుడు యంకరెడ్డి పీర్ల చావిడి కమిటీ సభ్యులు , చలపతి, వైఎస్సార్ పార్టీ నాయకులు , అనిల్ రెడ్డి , బాసిరెడ్డి మధుసుధన్ రెడ్డి , తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# దళితుడా..పోరాటమే నీ ఆయుధం



**కాశీనాయన జూలై 05 ప్రభాతవార్త్ ,**

అగ్రకులాల ఆధిపత్యంలో మగ్గిపోతున్న ఓ దళితుడా వాటి నుండి విముక్తి పొందాలంటేపోరాటమేనీఆయుధం కావాలని దళిత గిరిజన జేఏసీ బద్వేలు డివిజన్ అధ్యక్షుడు ముత్యాల ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి గుడిమే బాలస్వామి, ఎస్సి ఎస్టీ రాయల సీమ అధ్యక్షుడు,,మానవ హక్కుల సంఘంనేత జెవిరమణ, సి.ఓబ య్యఎంఈఎఫ్ జిల్లానాయకులుఈశ్వర య్య,సీపీఐ మండల కార్యదర్శి రవి కుమార్, సునీల్ కుమార్ లు పేర్కొ న్నారు.పోరుమామిళ్ల పట్టణం లోని అంబేద్కర్ భవనంలో దళిత గిరిజ న జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగావారు మాట్లాడుతూబద్వేలు నియోజకవ ర్గంలో ఎస్సి రిజర్వుడు అయి 25 సంవత్సరాలు అవిడుతున్నా నేటికి గెలిచిన ఎమ్మెల్యేలు అగ్రకులాల భూర్జువ పార్టీలకు అమ్ముడుపోయి బానిసలుగా మారిపోయారని, వారి కి దళితులంటే ఎవరు,వారి అభివృ ద్ధి ఎలావుందీ అనేది ఇప్పటికి తెలి యదన్నారు. వీరికి రాజకీయం తప్ప అభివృద్ధి అనేది తెలియదన్నారు. మనందరం జేఏసీ ఆధ్వర్యంలో పోరాటానికి నాంది పలికి మన భూములు,హక్కులు సాదించుకుం దామన్నారు. ఈకార్యక్రమంలో జేఏసీ నాయకులుఎన్.నారాయణ, టీడీపీ ఎసి సెల్ జిల్లా అధ్యక్షుడు బండి ఓబులేసు,దళితవేదిక నాయ కులు బింగి ఓబులేసు, జయరాజు, లక్ష్మీ,ముత్యాలచెంద్రాయుడు, రాజు,దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఫిర్యాదు విషయంపై సిఐడి ఎస్‌పి విచారణ



**లక్కిరెడ్డిపల్లి; జూలై 05, ప్రభాతవార్త**

గత 2024 ఏప్రిల్ సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి నాయకుల కుర్నూతల గ్రామం అగ్రహారం పర్యటనలో భాగంగా టపాసులు పేల్చిన సంఘటనలో లోకేష్ కు టపాస్ పేలి కన్ను కంటి చూపు పోయిందన్న విషయంలో తమకు న్యాయం చేయాలంటూ జాతీయ మానవ హక్కుల కమిషన్ నుకు జూన్ మాసంలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మండ్ల లోకేష్ ఇచ్చిన ఫిర్యాదుకు శనివారం తిరుపతి సిఐడి ఎస్పీ శ్రీనివాసులు తమ సిబ్బందితో కలసి కుర్నూతల అగ్రహారంలో గ్రామంలో ఫిర్యాదు దారినితో పాటు గ్రామస్తులతో విచారణ చేపట్టారు టపాసులు పేల్చు విషయంలో గ్రామస్తులతో విడివిడిగా విచారణ చేపట్టారు ఈ కార్యక్రమంలో సిఐ కొండారెడ్డి ఎస్సై రవీంద్రబాబు వీఆర్వోలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏడాది కాలంలో ఒక ఉద్యోగం ఇవ్వని ప్రభుత్వం

**బద్వేల్ అర్బన్, జులై 5,ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు శూన్యమని డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని అన్నారు. శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఆశలతో రాష్ట్రంలోని యువతి, యువకులు టిడిపి కూటమి ప్రభుత్వాన్ని భుజాన వేసుకొని గత ఎన్నికల్లో గెలిపించాలని, వయస్సు మించిపోతున్న ఉపాధి లేక అల్లాడిపోతున్న నిరుద్యోగుల్లో 2024 ఎన్నికల ఫలితాల్లో స్పష్టంగా కనిపించిందని, గడిచిన ఏడాదిగా రోజు వార్తాపత్రికల్లో బాబు చెప్పే ఉపాధి నిరుద్యోగుల వరకు రావడం లేదని, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, స్కిల్ సెంటర్ వంటి హామీలు అమలుకు నోచుకోలేదని, నిరుద్యోగ యువత ఆశలన్నీ నీరు గారి పోయాయన్న ఆందోళన నిరుద్యోగుల్లో మొదలైందని తెలిపారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ 20 లక్షల ఉద్యోగాలని ప్రచారం చేసిన పార్టీలు నేడు అధికారం చేపట్టాయని గత ప్రభుత్వం ఇచ్చిన ఎ పి పి ఎస్ పి నోటిఫికేషన్ లకు ఇప్పటికీ పరీక్షలు పూర్తి చేయలేదని, కానిస్టేబుల్ నియామకాలు పెండింగ్లోనే కొనసాగుతున్నాయని, తొలి సంతకం పెట్టిన డీఎస్సీ పరీక్ష నిర్వహించడానికి ఏడాది కాలం దాటిందని, గతంలో లేనివి పూర్తి చేయలేదు సరి కదా ఈ కాలంలో దాదాపు మూడు లక్షల ఉద్యోగాలను సైతం కూటమి ప్రభుత్వం ఊడగొట్టిందన్నారు. దీనిని బట్టి నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన మీద ఈ కూటమి ప్రభుత్వానికి శ్రద్ధ ఏమాత్రం ఉందో అర్థం చేసుకోవాలని, గత ప్రభుత్వం మోసం చేసిందని, యువత ఈ ప్రభుత్వాన్ని భుజాన వేసుకొని మరి గెలిపించి ఏడాది దాటుతున్న నిరుద్యోగులకి ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చ లేదని, నిరుద్యోగులకి వయోపరిమితి పెరుగుతూ, ఉద్యోగ ప్రిపరేషన్కు అప్పులు పెరుగుతున్నాయన్నారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ లో 71 కేసులు పరిష్కారం



పీలేరు కోర్టులో కేసులు పరిష్కరిస్తున్న న్యాయమూర్తులు

**పీలేరు జూలై 5 ప్రభాతవార్త :**

జాతీయ లోక్ అదాలత్లో 71 కేసులు పరిష్కారమైనట్లు కోర్టు సిబ్బంది తెలిపారు. శనివారం పీలేరు కోర్టు ఆవరణలో స్థానిక ఇంచార్జ్ 11వ అదనపు జిల్లా జడ్జి పివిఎస్ సూర్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు బెంచుల్లోనూ 71 కేసులు పరిష్కారమయ్యాయన్నారు. మొదటి బెంచ్ లో చిత్తూరు ఫోక్సో కోర్టు జడ్జి ఎం. శంకర్ రావు మోటార వాహన కేసులు, సివిల్ కేసులు, బ్యాంకు, బిఎస్ఎన్ఎల్ కేసులను, రెండవ బెంచ్ లో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి ఎస్. శ్రీనివాసు సివిల్, క్రిమినల్ కేసులు, కుటుంబ తగాదాల కేసులను రాజీ మార్గంలో పరిష్కరించారు. పరిష్కారమైన 71 కేసుల్లో 1 కోటి 42 లక్షల 950 రూపాయలు రాబడి వచ్చిందని తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో సభ్యులు, సిఐలు, బార్ ప్రెసిడెంట్, న్యాయవాదులు, ఏపిపి శారద, కోర్టు కానిస్టేబుల్ కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలయ ధర్మకర్తల దరఖాస్తులు పరిశీలన

**పీలేరు జూలై 5 ప్రభాతవార్త :**



పీలేరులో ఆలయాల ధర్మకర్తల నియామకం కోసం వచ్చిన అభ్యర్థులు, వారి దరఖాస్తులను పరిశీలించినట్లు జిల్లా దేవాదాయ శాఖ అధికారి విశ్వనాథ్ తెలిపారు. శనివారం పీలేరు శ్రీరౌద్రాల అంకా ళమ్మ ఆలయంలో నిర్వ హించిన ఈ కార్యక్రమంలో స్థానిక శ్రీరౌద్రాల అంకాళమ్మ, దొడ్డిపల్లి పంచాయతీ పరిధిలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానాలకు ధర్మకర్తల పదవి కొరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల దరఖాస్తుల పరిశీలనతో పాటు వారితో ఆలయాల అభివృద్ధికి వారు చేయాలనుకుంటున్న కృషి గురించి అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల పదవుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు, జిల్లా దేవాదాయ శాఖ అధికారి విశ్వనాథ్ తో పాటు కార్యనిర్వాహణాధికారి రవీం దర్ రాజు, ఎస్. శశి కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎర్రచందనం స్మగ్లర్ను అరెస్టు చేసిన పోలీసులు



**సుండుపల్లె జులై0 5, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రాయవరం గ్రామ పంచాయితీ కావలి పల్లె అటవీ ప్రాంతంలో అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా ఉన్న 26 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని ఆండీ. గోవిందన్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. కావలపల్లి అడవి ప్రాంతంలో అక్రమంగా ఎర్రచందనం దుంగలను తరలిస్తున్నారని అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుకు సమాచారం రావడంతో వారి ఆదేశాల మేరకు రాయచోటి డిఎస్పి కృష్ణమోహన్ ఆధ్వర్యంలో రూరల్ సీఐ వరప్రసాద్, సుండుపల్లె ఎస్సై ముత్యాల శ్రీనివాసులు మరియు ఎర్రచందనం టాస్క్ ఫోర్స్ అధికారులు, సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి కావలి పల్లి అటవీ ప్రాంతంలో కాపు కాశారు. అక్రమంగా ఎర్రచందనం దుంగలను తరలిస్తున్న తమిళనాడు రాష్ట్రం తిరునామలై జిల్లాకు చెందిన ఆండీ గోవిందన్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతనిని విచారించి 26 ఎర్రచందనం దుంగలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అతనితోపాటు ఉండే మరికొందరు అంతర్రాష్ట్ర స్మగ్లర్లు తప్పించుకు పోయినట్లు తెలిసిందన్నారు. తప్పించుకున్న వారిపై గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఎర్రచందనాన్ని రక్షించడంలో ప్రజల భాగస్వామ్యం చాలా కీలకమైనదని ఏదైనా సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలన్నారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఎర్రచందనంకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# మొహరం వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**రామసముద్రం, జులై 5 ప్రభాతవార్త :**

మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో మొహరం పండుగను జరుపుకోనున్నారు. ఈ వేడుకలను ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ రమేష్‌బాబు సూచించారు. శనివారం ఎస్ఐ స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ మొహరం పండుగను కులమతాలకు అతీతంగా కలసి మెలసి సంతోషకరంగా జరుపుకోవాలన్నారు. ఈ వేడుకలు సందర్భంగా ఎలాంటి వివాదాల చేసుకోరాదన్నారు. ఆదివారం మొహరం పండుగను జరుపుకునే గ్రామాల్లో గట్టి పోలీస్‌బందోబస్తును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐతో పాటు, పోలీసులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బంది సేవలు మురువలేనివి

**రామసముద్రం, జులై 5 ప్రభాతవార్త :**

మండలంలోని ఊలపాడు గ్రామ సచివాలయ ఉద్యోగుల సేవలు మరువలేనివని గ్రామ పంచాయితీ అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ నరసాపురం రవి, మండల వైసిపి బిసి అధ్యక్షులు రెడ్డివీరగౌడ్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఊలపాడు గ్రామ సచివాలయంలో విధుల నిర్వహిస్తున్న సిబ్బంది బదిలీపై వెలుతున్న వారిని గ్రామప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి తమ గ్రామంలో పనిచేస్తూ సేవలు అందించిన సిబ్బంది బదిలీపై వెలుతుంటే బాదగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నరసాపురం రవి, రెడ్డివీరగౌడ్, ఉపసర్పంచ్ రమేష్, రామన్న, గ్రామస్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ పట్టణ ఏఈ నిర్లక్ష్యంలోనే వెంకటరమణ మృతి

**మదనపల్లె, జులై 5 ప్రభాతవార్త :**



పట్టణంలోని స్థానిక పటేల్‌రోడ్డు పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న విద్యుత్‌లైన్ మరమ్మత్తులు చేస్తుండగా కూలి వెంకటరమణ మృతిచెందారు. ఈయన మృతికి విద్యుత్ ఏఈ నిర్లక్ష్యంతోనే విద్యుత్‌షాక్‌కు గురై ఆసుపత్రిపాలైయ్యారని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతికి కారకులైన ఏఈపై కాకుండా కిందిస్థాయి ఉద్యోగులపై కేసు నమోదు చేశారని టౌన్ ఏఈపై పోలీసు కేసు నమోదు చేసి, విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులు ఏఈపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సాంబశివ డిమాండ్ చేవారు. ఎల్‌సి, ఎల్ఐలు, ఏఈ క్యాడర్‌లో తీసుకోవాలని ఉన్నా అర్హత లేని కిందిస్థాయి సిబ్బందికి ఎల్‌సి తీసుకోవడంతో ఇలాంటి ప్రమాదాలకు దారితీస్తుందన్నారు. విద్యుత్‌శాఖలో పునరావృతం కాకుండా విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యుత్‌శాఖ అధికారులపై ఉన్నతాధికారులు శాఖాపరమైన చర్యలు చేపట్టాలని సాంబశివ కోరారు.

# ఈనెల 7,8వ తేదీల్లో జిల్లా పుట్‌బాల్ జట్టు ఎంపిక

**మదనపల్లె, జులై 5 ప్రభాతవార్త :**

ఈనెల 7, 8వ తేదీలన్లో జిల్లా పుట్‌బాల్ జట్టును ఎంపిక చేయనున్నట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దిలీప్, మురళీధర్‌లు తెలిపారు. మదనపల్లెలోని జడ్పిహైస్కూల్‌లో ఈనెల 7న సబ్ జూనియర్ బాలురు, 8న జూనియర్ బాలికలు, సబ్ జూనియర్ బాలికలకు పుట్‌బాల్ సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఎంపికలు మద్యాహ్నం 3గంటలకు నిర్వహిస్తామని ఆసక్తిగల ఆటగాళ్ళు ఆధార్, జనన దృవీకరణపత్రం తీసుకురావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 8096607782 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

# బీసీ ఆత్మగౌరవ సభను జయప్రదం చేయండి

**కడప కార్పొరేషన్, జూన్ 5 ప్రభాతవార్త:**

రాష్ట్ర స్థాయి బీసీ ఆత్మ గౌరవ సభ నేడు తిరుపతిలోని ఇందిరా మైదానంలో మ.2 గం.లకు జరగనున్నదని, రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, బీసీ నాయకులు హాజరుకానున్నారని జిల్లా అధ్యక్షులు బత్తల లింగ మూర్తి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ములకాని త్రివిక్రమ్ యాదవ్ లు వెల్లడించారు. సభకు కడప జిల్లాలోని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘ కార్యవర్గ సభ్యులు, బీసీ బాంధవులు తరలి వచ్చి సభను జయప్రదం పిలుపునిచ్చారు.

# చావిడిలో కొలువు తీరిన పీర్లు

**చాపాడు, జూలై 5, ప్రభాత వార్త:**

చాపాడులోని పీర్ల చావిడిలో శనివారం పీర్లు కొలువు తీరాయి. మోహరం పండుగ సందర్భంగా ఈ ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. నాలుగు రోజుల పాటు పండుగను ఘనంగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతీకగా ముస్లిం, హిందూ సోదరులు కలిసి ఈ ఉత్సవాలు జరుపుతారు. ఈ ఉత్సవాల్లో స్థానికులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొంటారు. ఈ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని గ్రామ పెద్దలు తెలిపారు.

**ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ లిమిటెడ్**

APIIC

(ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ రంగ సంస్థ)

ఏపీఐఐసీ టవర్స్ ప్లాట్ నెంబర్ -1 ఐటీ పార్క్ మంగళగిరి, గుంటూరు (జిల్లా) - 522503 వెబ్ సైట్: www.apiic.in ఫోన్: 0863-62381850

**బహిరంగ ప్రకటన**

రాష్ట్ర పర్యావరణ ప్రభావ అంచనా అథారిటీ (SEIAA) ఆంధ్ర ప్రదేశ్, YSR కడప జిల్లా, కొప్పర్తి వద్ద 403.71 హెక్టార్ల (997.59 ఎకరాలు) విస్తీర్ణంలో ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేయబడుతుందని అభివృద్ధి చేయడం కోసం EIA నోటిఫికేషన్ 2006 మరియు దాని తదుపరి సవరణలకు అనుగుణంగా EC25B3102AP5898489N తేదీ: 30 జూన్ 2025 రాష్ట్ర పర్యావరణ ప్రభావ అంచనా అథారిటీ (SEIAA), ఆంధ్ర ప్రదేశ్ వారు పర్యావరణ అనుమతులు (EC) ని జారీచేయడం జరిగిందని ఇందుమూలంగా తెలియచేయడమైనది. పర్యావరణ అనుమతుల వివరాలు రాష్ట్ర పర్యావరణ ప్రభావ అంచనా అథారిటీ (SEIAA), ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి మరియు ఆంధ్ర ప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ (APIIC) కార్యాలయముల నందు లభిస్తాయి.

ప్రదేశం: కడప
తేదీ : 05.07.2025

సం/- జోనల్ మేనేజర్
కడప

# బాబు షూరిటీ...మోసం గ్యారంటీ...క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ

**మైదుకూరు, జులై 05, ప్రభాతవార్త :**
మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బాబు షురిటీ మోసం గ్యారెంటీ మేనిఫెస్టో క్యూ ఆర్ కోడ్ పోస్టర్ రిలీజ్ చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు చేసిన మోసాలపై వివరిస్తూ ఎలక్షన్ టైంలో ప్రజాగళం ఉమ్మడి మేనిఫెస్టో 2024 విడుదల చేసి అవి అమలు చేయకుండా ప్రజలకు మోసం చేశారని ఇప్పుడు సుపరి పరిపాలన పేరుతో ఇంటింటికి వెళుతూ మోసం చేస్తున్నారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంవత్సరం జరిగిన కాలంలో పేదవారికి ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500 వందలు, దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి రైతుకు ఏటా 20 వేల ఆర్థిక సహాయం, 20 లక్షల మంది యువతకు ఉపాధి, నిరుద్యోగులకు ఇవ్వగలం నిధి నుంచి నెలకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి, ఈ హామీలు ఎన్ని నెరవేర్చారో మీ అందరికీ తెలుసు కాబట్టి వైయస్ ఆర్సీపీ కార్యకర్తలు నాయకులు గ్రామాల్లో ప్రజలకు తెలియజేసి పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వై.యస్.ఆర్.సిపి జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డి, మాట్లాడుతూ ఏడాది కాలంలో చంద్రబాబు ప్రభుత్వంలో మోసాల గురించి వైయస్సార్సీపి రాష్ట్ర పిలుపుమేరకు ప్రజల వెంట ఉంటూ ప్రభుత్వానికి అనేక సమస్యలను తెలియజేస్తున్నాం. ఇకపై కూడా ప్రజల సమస్యలపై పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కార్యకర్తలకు పార్టీ ఆఫీసులో జగన్ మాట్లాడుతున్న వీడియో ఎల్ఈడి ద్వారా అందరికీ వినిపించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ సలహాదారు సంబటూరు ప్రసాద్ రెడ్డి,రాష్ట్ర నాయకులు రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, బి.సి సెల్ అధ్యక్షుడు శివరాం, మైనారిటీ జిల్లా అధ్యక్షులు మదీనా దస్తగిరి, నియోజకవర్గ ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్‌ల పార్టీ అధ్యక్షులు వై.యస్.ఆర్.సిపి నాయకులు, కార్యకర్తలు, ఇంచార్జిలు, కో ఆప్షన్ మెంబర్లు, వైఎస్సార్సీపీ అనుబంధ సంఘాల నాయకులు, రైతునాయకులు,నాయకురాళ్లు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని వినతి

**ఎడ్యుకేషన్ జూలై 5 ప్రభాతవార్త :**
గత వైసిపి ప్రభుత్వం 2020లో కడపలో వైయస్సార్ ఆర్కిటెక్చర్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశారని, ఢిల్లీలో కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అనుమతి లేకుండానే విశ్వవిద్యాలయం కొనసాగుతుందని సిఓఏ అనుమతి కోరుకు కమలాపురం శాసనసభ్యుడు పుత్త కృష్ణ చైతన్యరెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరతూ విద్యార్థి యువజన సంఘాల ఐక్యవేదిక నాయకులు ఎం.అంకన్న, సుబ్బారాయుడు,జయవర్ధన్,నాగరాజు, నాగేశ్వరావు, మహేష్‌లు వినతి పత్రం ఇచ్చారు. ఆర్కిటెక్చర్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో ప్రస్తుతం విద్యార్థులు నాలుగు రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్నారు,మొదటి బ్యాచ్ కోర్సు పూర్తి అయిందని వారికి ఎటువంటి సిఓఏ ధ్రువపత్రం లేకపోవడంతో విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారని, 2020లో ప్రారంభమైన విశ్వవిద్యాలయం అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బామ్మర్ది ఈసీ సురేంద్రనాథ్ రెడ్డిని నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రార్ గా అర్హత లేకపోయినప్పటికీ కొనసాగించారని, ఈసీ సురేంద్రనాథ్ రెడ్డి కోసమే విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసినట్లు ఉందని అన్నారు.అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు లక్షలాది రూపాయలు అభ్యర్థులు దగ్గర నుండి తీసుకొని భర్తీ చేశారన్నారు. విద్యార్థులకు న్యాయం చేసే విధంగా ఢిల్లీలో ఉన్న కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అనుమతి పొందేందుకు చర్యలు తీసుకోని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

## వాతావరణ ఆధారిత బీమా ప్రతి రైతు చేయించుకోవాలి

**తొండూరు జూలై 5 ప్రభాతవార్త:**
మండలంలోని రైతులకు మండల వ్యవసాయ అధికారి కే.రాజు ఒక ప్రకటన చేశారు. రైతులు వాతావరణ ఆధారిత బీమా ద్వారా మండల యూనిట్గా వేరుశనగ, పత్తి, అరటి ,బత్తాయి పంటలకు ఇఫ్కో టోకియో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ వారికి ఈ బీమా ను చెల్లించవలసి ఉంటుంది అందుకు రైతు వాటాగా వేరుశనగ పంటకు2 చొప్పున ఎకరాకు 567, పత్తి పంటకు ఒక ఎకరాకు5 2024 చొప్పున, అరటికీ ఒక ఎకరాకు5 3062 రూపాయలు చొప్పున, చీనీకి ఒక ఎకరాకు 5 2783 చొప్పున పైన చెప్పిన పంటలకు సంబంధించి ప్రీమియం చెల్లించు చివరి తేదీ 15.7.2025. కావున రైతులు బ్యాంకుల ద్వారా పంట రుణాలు తీసుకున్న రైతులకు సంబంధిత బ్యాంకు రైతు ప్రీమియం వాటాను డెబిట్ చేసి ప్రీమియం నేరుగా భీమా కంపెనీకి చెల్లిస్తుంది ఏదైనా కారణాలవల్ల బీమా అవసరం లేనట్లయితే కట్ ఆఫ్ డేట్ ను రెండు రోజుల వరకు బ్యాంకుకు లిఖితపూర్వకంగా అభ్యర్థన సమర్పించాలి రుణం తీసుకొని రైతులు సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ సిఎస్సి సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ పోస్ట్ ఆఫీస్ ల ద్వారా వారి యొక్క ఆధార్ భూమికి సంబంధించిన పట్టాదారు పాస్ బుక్ కౌలు కార్డు పంట వేసిన ధ్రువీకరణ పత్రము బ్యాంకు పాస్బుక్ సమర్పించి ఆన్లైన్ ద్వారా ప్రీమియం చెల్లించి రసీదు పొందవచ్చు.

## పిటిఎంలో విట్నస్ అధికారి నియామక ఉత్తర్వులు రద్దు చేయాలి

**ఎడ్యుకేషన్ జూలై 5 ప్రభాతవార్త :**
ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో పాఠశాలలో ఈనెల 10వ తేదీ జరిగే మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం లో విట్నస్ అధికారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులే నియమించుకుని వారిచేత వీడియోలు తీయించి అప్లోడ్ చేయాలని సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులను తక్షణం రద్దు చేయాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి విద్యార్థుల విద్యాభివృద్ధి మీద, పాఠశాలల్లో ఉన్న మౌళిక సదుపాయాల మీద మాట్లాడుకోవడానికి 17 రకాల కమిటీలు, ఫోటోల అప్లోడ్ లు, విట్నస్ అధికారులు ఇంత తతంగం అవసరమా? వారు ప్రశ్నించారు. పి.టి.ఎం. కార్యక్రమాన్ని డాక్యుమెంట్ కార్యక్రమంగా మార్చడం సరికాదని, విద్యార్థుల విద్యాభివృద్ధి గురించి చర్చించే కార్యక్రమంగా దీనిని మార్చాలని యుటియఫ్ కోరుతున్నదని వారు పేర్కొన్నారు. బోధనకు మాత్రమే ఉపాధ్యాయులను పరిమితం చేస్తామని చెప్పిన పాఠశాల విద్యాశాఖ దానికి భిన్నంగా బోధనేతర కార్యక్రమాలకు ఉపాధ్యాయులను వినియోగిస్తుందని వారు విమర్శించారు. . ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు పాఠశాల సమయంలో బోధనకు మాత్రమే ఉపాధ్యాయులను వినియోగించు కునేటట్లు చూడాలని, మెగా పి.టి.ఎం.లో విట్నస్ అధికారి నియామకాన్ని తక్షణం రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇదే వైఖరితో ప్రభుత్వం ముందుకు వెళితే భవిష్యత్తులో తగిన గుణపాఠం చెబుతామని వారు హెచ్చరించారు.

## పార్మసీ విద్యార్థిని అదృశ్యం

**మదనపల్లెక్రైం, జూలై 5 ప్రభాతవార్త :**
ఫార్మసీ విద్యార్థిని అదృశ్యమైన సంఘటన అలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. పెద్దతిప్పసముద్రం మండలం పట్టెంవాండ్లపల్లికి చెందిన సూర్యనారాయణ, సుజాత దంపతుల కుమార్తె చంద్రశుభశ్రీ (21) మదనపల్లె రూరల్ మండలంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఫార్మా మూడవ సంవత్సరం చదువుతున్నది. తల్లిదండ్రులు కుమార్తె చదువు కోసం స్వగ్రామం వదలి మదనపల్లెకు నివాసం వచ్చేశారు. శుక్రవారం ఉదయం రోజులాగే కళాశాలకు వెళ్లుతున్నానని చెప్పి వెళ్లిన చంద్రశుభశ్రీ సాయంత్రం తిరిగి ఇంటికి రాలేదు. కళాశాల వద్ద, స్నేహితుల ఇళ్ల వద్ద గాలించిన కుమార్తె అచూకి తెలియలేదు. శుభశ్రీ పుస్తకాలు వెతకగా, అందులో తాను చదవలేకపోతున్నానని, తనకు చదువు ఇష్టం లేదు, తాను చనిపోతాననంటూ సూసైడ్ నోట్ రాసివుంది. దీంతో కుటుంబసభ్యులు తాలుకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఎస్ఐ గాయిత్రి దర్యాప్తు ముమ్మరం చేశారు. రెండు బృందాలతో శుభశ్రీ కోసం గాలిస్తున్నారు.

## భయబ్రాంతులకు గురి చేయడమే లక్ష్యం

**తొండూరు జూలై 5 ప్రభాతవార్త:**



కూటమి ప్రభుత్వంలో కూటమి నాయకులు వైకాపా నాయకులను కార్యకర్తలను బెదిరించే విధంగా, భయబ్రాంతులకు గురి చేస్తున్నారని, తోరణాలు తొలగిస్తే 307 కేసులు పెట్టడం ఏమిటని వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షుడు డివి శశి కాంత్ రెడ్డి అన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన మహానాడు కార్యక్రమానికి సంబంధించి కూటమి నాయకులు పులివెందుల రింగ్ రోడ్ లో ఉన్న వైయస్సార్ బొమ్మలకు దండాలు తోరణాలు తలచిన వివాదంలో వైకాపా నాయకులపై అక్రమ కేసులు పెట్టడం జరిగిందన్నారు. ఈ కేసులో వైకాపా నాయకులపై పోలీసులు థర్డ్ డిగ్రీ ఉపయోగించడం జరిగిందన్నారు. ఈ విషయంలో పులివెందుల పోలీసులకు హైకోర్టులో చుక్క ఎదురయింది చుక్కెదురైందన్నారు. కాలం ఎల్లకాలం ఒకేలా ఉండదన్నారు. పార్టీలు వస్తూ ఉంటాయి పోతూ ఉంటాయి. అధికారులు మాత్రం అందరికీ న్యాయం చేసే విధంగా వ్యవహరించాలన్నారు. ఎవరో కొంతమంది వ్యక్తులు చెప్తే 307 కేసు పెట్టడం దారుణం అన్నారు. ఇంకా రాష్ట్రంలో రెడ్ బుక్కు రాజ్యాంగం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారన్నారు. ప్రజలకు మంచి చేయాలి తప్ప ప్రభుత్వాలు కక్ష సాధింపు చర్యలు చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు.

## తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యం.



**రామాపురం జూలై 05 ప్రభాతవార్త**
తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అని రాచపల్లి టిడిపి నాయకులు అన్నారు, రామాపురం మండలం రాచపల్లి గ్రామంలో శనివారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, సోదరుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి సూచన మేరకు సుపరిపాలనతొలి అడుగులో బాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలను వివరించి, ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి పెద్దల దృష్టికి తీసుకువెళ్లి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పండ్ల తోటల పెంపకానికి రైతులు దరఖాస్తు చేసుకోవాలి



**రామాపురం జూలై 05 ప్రభాతవార్త**
పండ్ల తోటల పెంపకానికి ఆసక్తిగల రైతులు ఈనెల చివరినాటికీ దరఖాస్తులు చేసుకోవచ్చని మండల మహాత్మా గాంధీ జాతీయఉపాధి హామీ పీడీ వెంకటరత్నం అన్నారు. మండలంలో శనివారం బండపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులలో పూడికతీతపనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీల సంఖ్య పెంచాలన్నారు. రైతులు తమ పొలాల వద్ద ఫారం ఫండ్ గుంతలు తీసుకోవడం వల్ల నీటినిలువకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు 300 ఎకరాల పండ్ల తోటల్ని గుర్తించామని ఇప్పటివరకు 200 ఎకరాలు లలో మావిడి మొక్కలు ప్లాంటేషన్ జరిగిందని ఇంకా జరగాల్సి ఉందన్నారు. ఇంకా ఆసక్తిగల రైతులు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిడి లక్ష్మీ నరసయ్య ఏపీఒ పెంచలయ్య ఈసీ ఒబులేసు. టి ఏ కళావతి ఫీల్డ్ అసిస్టెంట్లు సురేంద్ర కూలీలు పాల్గొన్నారు.

## బోలోరా వాహనాన్ని ఢీకొన్న ట్రాక్టర్

### 6 మందికి గాయాలు, ఇద్దరి పరిస్థితి విషమం

**మదనపల్లి క్రైమ్ జూలై 5 ప్రభాతవార్త.**
బొలెరో వాహనాన్ని ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో ఆరు మంది గాయపడ్డారు. వీరిలో ఇతర పరిస్థితి విషమంగా ఉంది. ముదివేడు పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పెద్ద మండలం ముసలకుంట పంచాయతీ దద్రే నాయక్ తాండ కు చెందిన బాలాజీ నాయక్ (35), కృష్ణప్ప నాయక్ (50), రామాంజుల రెడ్డి (50), మల్ రెడ్డి (55), బండ్రే ఒకటి చెందిన లక్ష్మయ్య (45), గాలివీడు మండలం బలిజపల్లికి చెందిన మహేష్ (32)లు బొలెరో వాహనంలో ఉరమలకోట మండలం అంగళ్ల మార్కెట్కు విచ్చేశారు. గొర్రెలు కొనుగోలు చేసిన వారు తిరిగి స్వగ్రామం కు వెళ్తుండగా కురబలకోట రైల్వే స్టేషన్ సమీపంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో 6 మందికి గాయాలయ్యాయి. గాయపడిన వీరిని నేషనల్ హైవే అంబులెన్స్, 108 వాహనాల్లో మదనపల్లి ఆసుపత్రికి తరలించారు. చికిత్సలు చేసిన వైద్యులు బాలాజీ, మహేష్ ల పరిస్థితి విషమంగా ఉందని తిరుపతికి రెఫర్ చేశారు. ముదివేడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తొలి ఏకాదశి సందర్భంగా ఆలయాలు ముస్తాబు

**ముద్దనూరు, జులై 05, ప్రభాతవార్త:**



మండలంలోనివివిధ ఆలయాల్లోఆదివారం నాడు తొలి ఏకాదశి సందర్భంగా ప్రత్యేకంగా ముస్తాబు చేసి ఉదయం నుంచే స్వాములవారికి పూజా కార్యక్రమాలు చేపడుతున్నట్టు ఆలయ అర్చకులు తెలిపారు. మండలంలోని కొర్రపాడు గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకం తులసి దళాలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారిని ఆరాధిస్తే వారికి సిరిసంపదలు ఆయురారోగ్యాలు సంపూర్ణంగా కలుగుతాయని ఆలయ అర్చకులు పేర్కొన్నారు.

## నల్లపురెడ్డిపల్లిలో సుపరిపాలనకు తొలి అడుగు



**పెనగలూరు జూలై 5 ప్రభాతవార్త**
మండలంలోని నల్లపురెడ్డి పల్లి గ్రామంలో శనివారం టిడిపి నాయకుడు మాజీ డిసిసిబి డైరెక్టర్ లేబాక శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కూడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నలపరెడ్డిపల్లి ఎగువూరు, దిగువూరు గ్రామాలలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది కాలములో సాధించిన విజయాల పట్ల కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కే బాలక్రిష్ణ, ఎల్ రెడ్డయ్య, వి.పాల్ రెడ్డి, వై శివయ్య, పి లక్ష్మీ నరసయ్య, కోదూరు వెంకటయ్య కాకర్ల జయరామయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## భార్యను వేధించడంతో భర్త పై కేసు నమోదు

**ముద్దనూరు, జులై 05, ప్రభాతవార్త:**
మండలంలోని పెనికెలేపాడు గ్రామానికి చెందిన నాగవేణి కడపలో నివాసముంటున్న వెంకటసుబ్బయ్యకు 13 సంవత్సరాల క్రితం వివాహమైంది వీరికి ఇరువురు సంతానం కలరు భర్త వెంకటసుబ్బయ్య నిత్యం మద్యం సేవిస్తూ శారీరకంగా మానసికంగా వేధిస్తున్నారని భార్య శనివారం నాడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ మైనుద్దీన్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## వినాయకుని విగ్రహం అపహరణ కేసులో 13 మంది అరెస్ట్



**పెనగలూరు జూలై 5 ప్రభాతవార్త**
మండలం ఓబిల్ పంచాయతీ పరిధిలోని అత్తిగారిపల్లి సమీపంలో గత నెల 24న అపహరణకు గురైన వినాయకుని విగ్రహం కేసులో13 మందిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు రాజంపేట రూరల్ సీఐ బీవీ రమణ శనివారం పెరగాలి పోలీస్ స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి జూన్ నెల 24న తెల్లవారుజామున అత్తిగారిపల్లి బీసీ కాలనీ సమీపంలోని రాతి వినాయకుని విగ్రహాన్ని స్థానికుల సహకారంతో ఇతర జిల్లాలు ప్రాంతాల వ్యక్తులు అపహరించారు. ఈ విషయాన్ని అత్తిగారి పల్లి గ్రామ ప్రజలు పెనగలూరు ఎస్సైకి తెలుపగా ఆయన తమ సిబ్బంది సహకారంతో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. అనుమానంగా తిరుగుతున్న 13 మంది వ్యక్తులను అనుమానంతో అరెస్టు చేయగా వారంతా వినాయకుని విగ్రహం అపహరణ కేసులో నిందితులుగా బయటపడ్డారు. పి కొత్తపల్లి, ఈటిమాపురం, మనుబోలు, చింతకాయపల్లి, కొంతమంది తమిళవాసులు ఈ చోరీ చేసినట్లు విచారణలో వెల్లడించి అన్నారు. ఇదిలా ఉండగా ఈ కేసు చేదించడంలో పెనగలూరు ఎస్సై రవి ప్రకాష్ రెడ్డి తో పాటు హెడ్ కానిస్టేబుల్ సుబ్బరాయుడు రవిశంకర్ లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు అలాగే సాంకేతిక పరంగా వీరికి సహకరించిన స్టేషన్ సిబ్బంది అందరినీ ఆయన అభినందిస్తూ వీరందరికీ రివార్డుల కోసం ఎస్పీకి సిఫారసు చేస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కేసులో పగలగొట్టబడిన విగ్రహం రాతి ముక్కలు ఒక ఇన్నోవా కారు నాలుగు మోటార్ బైకులు ఒక ట్రాక్టర్ విగ్రహాన్ని పగలగొట్టడానికి ఉపయోగించిన సమ్మెట క్షుద్ర పూజల కోసం ఉపయోగించిన నిమ్మకాయలు పసుపు కుంకుమలను సీజ్ చేసి కోర్టుకు అప్పజెప్పుతున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.

## ప్రొద్దుతిరుగుడు పంటను పరిశీలించిన ఏవో



**ముద్దనూరు,జూలై05, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని రాజు గురువాయుపల్లె గ్రామంలో రైతులు సాగుచేసిన పొద్దుతిరుగుడు పంటలను శనివారం పరిశీలించి వర్షాభావ పరిస్థితుల వలన పంటలలో నీటి ఎద్దడి ఏర్పడిందని సంరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. పంటలు వర్షాబావ పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడు పంటలపై యూరియా 10 గ్రాములు లేదా 19.19.19 లేదా మల్టీ కె ఎరువును 5 గ్రాములు చొప్పున ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి సూచించారు. సకాలంలో వర్షపాతం నమోదు కాకపోతే పెట్టుబడి మొత్తం నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ జ్యోతి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రామసుధ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అన్నదానం



**ప్రొద్దుటూరు, జులై 5 ప్రభాతవార్త**
ప్రొద్దుటూరు టిడిపి బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం మరియు పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా శనివారం స్థానిక పాత బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని చల్లా రాజగోపాల్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా 1000 మందికి పైగా ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలందరికీ ఆకలి తీర్చడమే ధ్యేయంగా పెట్టుకున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రతి శనివారం పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద మైదుకూరు రోడ్డులోని అన్వర్ థియేటర్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టణ వాసులే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని భోజనాన్ని ఆరగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, రిటైర్డ్ ఎఇ రామసుబ్బన్న యాదవ్, నాయి బ్రాహ్మణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బలపనూరు శ్రీనివాసులు, టైలర్ ప్రసాద్, మూరబోయిన శ్రీనివాసులు యాదవ్, చింతల రాఘవేంద్ర యాదవ్, బంగి శివప్రసాద్, కర్ణ యాదవ్, రామయ్య గౌడ్, నల్లం రవిశంకర్ పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు అభివృద్ధిపై లోకేష్ ప్రత్యేక శ్రద్ధ

**ప్రొద్దుటూరు జూలై 5 ప్రభాతవార్త**



నియోజకవర్గ అభివృద్ధిపై యువ నాయకులు మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని టిడిపి మాజీ ఇంచార్జి డాక్టర్ జి వి ప్రవీణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం ప్రొద్దుటూరు అభివృద్ధి, ప్రజా సమస్యలను మంత్రి నారా లోకేష్ దృష్టికి తాను తీసుకెళ్లానన్నారు. ప్రొద్దుటూరులో ఆగిపోయిన కూరగాయల మార్కెట్ పనులు పునః ప్రారంభించేందుకు నిధులు మంజూరు చేయాలని కోరినట్టు తెలిపారు అలాగే పట్టణంలో పారిశుద్ధ్య వ్యవస్థ మెరుగుపరిచేందుకు నిధులు మంజూరు చేయాలని, ప్రజల ఆదరాభిమానాలను దృష్టిలో పెట్టుకొని వారి రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని ప్రజా సమస్యల పరిష్కారం పట్ల చొరవ చూపాలని సూచించినట్లు తెలిపారు.

## బుద్ధుని తల నరికినోళ్లను పట్టుకొమ్మంటే, మాపై కేసులు కట్టించారు

**మదనపల్లి క్రైమ్ జూలై 5 ప్రభాతవార్త.**



పోలీసులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని, బుద్ధుని తల నరిన మతోన్మాదుల్ని పట్టుకోమని నిరసన తెలిపితే, మమ్మల్ని తీసుకొచ్చి స్టేషన్ లో నిర్బంధించారని భారతీయ అంబేద్కర్ సేన (బాస్) వ్యవస్థాపకుడు పీటీయం శివప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం జిల్లా ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్న ఆయన విలేకరులతో మాట్లాడుతూ బుద్ధుని విగ్రహం తల నరికిన ఉదంతంపై నిరసన దీక్ష చేపట్టిన తనను అరెస్టు చేసి, దీక్ష భగ్నం చేయటమే కాకుండా ఎస్ఐ గదిలో రెండు గంటల పాటు నిర్బంధించారన్నారు. తాను గుండె జబ్బు పేషెంట్ అని, ఉదయం నుంచి భోంచేయలేదని, వెళ్లి టాబ్లెట్స్ వేసుకొని తిరిగి వస్తానని ఎంతగా చెప్పినా పోలీసులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న రాత్రి మోకాలి నొప్పికి పెయిన్ కిల్లర్ స్ప్రే వాడానని, అయినా నొప్పి తగ్గకపోగా, వాపు ఎక్కువైందని, నడవడానికి వీలు కాకుండా ఉండడంతో మదనపల్లె ప్రభుత్వ అస్పత్రికి వచ్చి వైద్యులకు చూపించగా, వారు అడ్మిషన్ చేసుకొని వైద్యం చేస్తున్నారని చెప్పారు. ఎస్పీ అప్రజాస్వామిక, అవినీతి చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి విచారణ చేసి, తగు చర్యలు తీసుకోవాలని శివప్రసాద్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఛలో మదనపల్లె పేరుతో జిల్లా ఎస్పీ చర్యలకు వ్యతిరేకంగా ఆందోళన ఉధృతం చేస్తామని శివప్రసాద్ ప్రకటించారు.

## గోపిదిన్నెలో ముమ్మరంగా ఇంటింటికి టిడిపి



**తంబళ్లపల్లె జూలై 5 ప్రభాతవార్త :**
తంబళ్లపల్లె మండలం గోపిదిన్నె పంచాయితీలో తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి ఆదేశాల మేరకు పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు దేరంగుల చంద్ర ఆధ్వర్యంలో సుపరిపాలన కు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను కరపత్రాల ద్వారా ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. ప్రతి గడపలో మహిళలను పెన్షన్, గ్యాస్, తల్లికి వందనం, పథకాలు అందుతున్నాయా లేదా ప్రశ్నిస్తూ అన్నదాత సుఖీభవ, ఆగష్టు 15న మహిళలకు ఫ్రీ బస్ సర్వీస్, సూపర్ సిక్స్ తో పాటు సంక్షేమ పథకాలు అమలు జరుగుతుందని సీ.ఎం చంద్రబాబు, జయ చంద్రారెడ్డి నాయకత్వాలను బలపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ బిసి కో కన్వీనర్ సోమశేఖర్, యువనేత జగదీష్, రమణారెడ్డి, మీసాల భాస్కర్ నాయుడు, జయరాం రెడ్డి, భాస్కర్ టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్‌కు దరఖాస్తు చేసుకోవాలి

**వీరపునాయునిపల్లి, జూలై 05: ప్రభాత వార్త;**
కడప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో మొత్తం 55 ఆశా కార్యకర్తల భర్తీ నిమిత్తము జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి నోటిఫికేషన్ విడుదల చేశారు.ఇందులో భాగంగా వీరపునాయునిపల్లె మండలానికి చెందిన ఎన్. పాలగిరి గ్రామానికి ఒక ఆశా పోస్టును భర్తీ చేయడానికి దరఖాస్తులు స్వీకరించబ దుతున్నట్టు మండల వైద్యాధికారి డా. మొహమ్మద్ తాహా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత మరియు ఆసక్తి కలిగిన అభ్యర్థులు https://kadapa. ap.gov.in వెబ్సైట్ నుండి నిర్దేశించిన దరఖాస్తు ఫారమ్‌ను డౌన్‌లోడ్ చేసుకొని, దానిని పూరించి, సంబంధిత విద్యార్హతల మార్కుల జాబితా మరియు అవసరమైన సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో కలిసి, 08 .07.2025 తేదీ లోపు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మెడికల్ ఆఫీసర్‌కి స్వయంగా అందజేయవలెను. అందజేసిన అభ్యర్థులకు రశీదు ఇవ్వబడుతుంద న్నారు.నిర్ణీత గడువు తేదీ అనంతరం అందిన దరఖాస్తులు ఏవీ పరిగణలోకి తీసుకోబడవని తెలిపారు.

## అతిసారా, డెంగీ నియంత్రణ మన చేతుల్లోనే



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

**పీలేరు జూలై 5 ప్రభాతవార్త:**
నియోజకవర్గంలోని వాల్మీకిపురం మండలంలో అతిసారా వ్యాధి మరియు డెంగీ జ్వరాల నియంత్రణ మన చేతుల్లోనే ఉంది అని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు. శనివారం వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా ఎర్రగుంట్ల బావి గ్రామం లో డెంగీ వ్యతిరేక మాసం మరియు స్టాప్ డయేరియా కార్యక్రమాలు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ నిర్వహించడం జరిగింది. చేతుల శుభ్రత లోని దశలు మరియు ఓ. ఆర్. ఎస్ ద్రావణం తయారు చేసుకోవడం చేసి చూపించారు. పరిసరాలు పరిశుభ్రత ఆరోగ్యానికి భద్రత అని తెలిపారు. కిటికీలకు మెష్ కొట్టించుకోవాలని, పచ్చివేపాకు రోజు సాయంత్రం ఇళ్లలో పొగ వేసుకోవాలని, ఫ్రైడే డ్రై డే పాటించాలని తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ. సౌజన్య, ఏఎన్ఎమ్. నిర్మల, మగ ఆరోగ్య కార్యకర్త వలి, ఆశా కార్యకర్తలు, టీచర్ వెంకటమ్మ, అంగన్వాడీ కార్యకర్త హేమలత తదితరులు పాల్గొన్నారు.

## నియామకాలకు అనుమతి ఇవ్వాలి



**ప్రొద్దుటూరు జూలై 5 ప్రభాతవార్త**
ఆర్టీసీలో ఖాళీ ఉన్న 10 వేల మంది సిబ్బంది నియామకాలకు అనుమతి ఇవ్వాలని ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు కోరారు. శనివారం స్థానిక ప్రొద్దుటూరు డిపో వద్ద వారు గేట్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులందరికీ గత ఆరేళ్లుగా పెండింగులో ఉన్న ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలని, ఆర్టీసీలో ఖాళీ ఉన్న 10 వేల మంది సిబ్బంది నియామకాలకు ప్రభుత్వం వెంటనే అనుమతులు ఇవ్వాలని, పెండింగ్ డిఏ బకాయిలు చెల్లించాలని, 11వ పిఆర్సీ 24 నెలల బకాయిలను ఆర్టీసీ ఉద్యోగులకు వెంటనే చెల్లించాలని, 12వ పిఆర్సీ కమీషన్ వెంటనే నియమించాలని, రిటైర్డ్ అయిన ఆర్టీసీ ఉద్యోగులకు గ్రాట్యుటీ, టెర్మినల్ ఎన్ క్యాష్ మెంట్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, ఎస్బీఆర్ఎస్, ఎస్బిటి బకాయిలను వెంటనే చెల్లించాలని, డబల్ డ్యూటీలు చేసే సిబ్బందికి ఇచ్చే డిడి అమౌంట్ ను పెంచాలని, ఆర్టీసి ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు రెఫరల్ ఆసుపత్రుల ద్వారా పాత పద్ధతుల్లోనే వైద్య సౌకర్యాలు కల్పించాలని సర్క్యులర్ నెం 01/2019 యధావిధిగా అమలు జరిగేలా స్పష్టమైన ఆదేశాలు వెంటనే ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి పై సమస్యలన్నీ పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బివిపి రెడ్డి, పి ఎన్ పి రెడ్డి, ఆర్ఎస్ రెడ్డి, వెంకటేష్, రామలింగారెడ్డి, శివ, శంకర్ రెడ్డి, బీసీ శేఖర్, మక్బూల్ బాష, విఆర్ఎన్ రెడ్డి, బివి రమణ, డివిఎస్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, రాయుడు, ఎన్ వి సుబ్బయ్య , ఆర్డి బాబు, అనీష్, పార్వతమ్మ, సుప్రజ, లీలావతి, ఇమాంబి, ఇతర ఉద్యోగస్తులు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్ మీటింగ్‌ను విజయవంతం చేయాలి

**గాలివీడు, జులై 5(ప్రభాతవార్త):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌ను విజయవంతం చేయాలని మండల విద్యాధికారులు నాగరాజు, శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్‌పై ప్రధానోపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల యందు ఈ నెల 10వ తేదీన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌ను కచ్చితంగా నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వం ఈ ఏడాది ప్రతిష్టాత్మకంగా తల్లికి వందనం కార్యక్రమాన్ని అమలు చేసిందని అర్హులైన ప్రతి ఒక్కరికీ రూ.13 వేలు అందజేసిందని తెలిపారు. తల్లికి వందనం తీసుకున్న ప్రతి తల్లి ఈ సమావేశానికి వచ్చేటట్లు చూడాలన్నారు. ప్రతి పాఠశాలలో వివిధ రకాల కమిటీలను ఏర్పాటు చేసుకుని వారి ద్వారా పేరెంట్స్‌ను సమావేశాలకు ఆహ్వానించాలన్నారు.



# ఉచిత వైద్య శిబిరం ద్వారా పలువురికి సేవలు




**బద్వేల్ జులై 5, ప్రభాతవార్త**

పట్టణంలోని ఆనంద నిలయం నిరాశ్రయుల ఆశ్రయంలో ఉన్నటువంటి అనాథ వృద్ధులకు, వికలాంగులకు, ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవికుమార్ మాట్లాడుతూ, డాక్టర్ దాసరి శ్రీను హాస్పిటల్ వైద్యులైన, డాక్టర్ దాసరి ధరణి ఇంద్ర నీలమణి. మరియు డాక్టర్ భరణి శ్రీ హంసిని వారి ఆధ్వర్యంలో, ఆశ్రయం ఉన్నటువంటి వృద్ధులను పేరు పేరునా పలకరిస్తూ, వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకొని, బీపీ షుగర్ మరియు సాధారణ వ్యాధులకు ఉచిత వైద్యాన్ని అందించి, నాణ్యమైన మందు లను ప్రతి ఒక్కరికి అందించడం. అదేవిధంగా వారికి ఆరోగ్యం పట్ల పలు రకాల సూచనలు వ్యక్తిగత శుభ్రత గురించి సలహాలు ఇస్తూ, ఇక్కడ ఉన్నటువంటి వృద్ధులను ప్రేమతో ఆప్యాయతతో పలకరిస్తూ, మెరుగైన వైద్యం అందించినందుకు. వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దాసరి శీను వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మేడికుర్తిలో ఘనంగా పీర్ల పండుగ



**పీలేరు జులై 5 ప్రభాతవార్త**

పీలేరు నియోజకవర్గ పరిధిలోని కలికిరి మండలం మేడి కుర్తి పంచాయతీలో మైనార్టీల ఆధ్వర్యంలో ముతవల్లిలా ఆధ్వర్యంలో మేడి కుర్తి లో ఘనంగా పీర్ల పండగ మొహరంను ఘనంగా జరుపుకున్నట్లు స్థానిక ముస్లిం మైనారిటీ పెద్దలు అలీ ఖాన్ అల్లా బక్ష గౌస్ వీర్ మహబూబ్ బాషా తేజ తదితరులు ఒక ప్రకటనలో తెలిపారు ప్రతి ఏడాది ఆషాడ మాసంలో జరిగే ముస్లింలకు ముఖ్యమైన సాంప్రదాయబద్ధంగా హిందువు ముస్లిములు కలిసి ఘనంగా జరుపుకునే పండుగ పీర్ల పండుగనని వారు తెలిపారు అదేవిధంగా గ్రామంలో పట్టణములు పేర్లను ఊరేగించి సంబరాలు జరుపుకుంటున్నట్లు వారు తెలిపారు ఈ సందర్భంగా హిందూ ముస్లింలతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజలకు నిత్యం అందుబాటులో వుంటా

**శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**



**పులివెందుల, జూలై 5 ప్రభాతవార్త :**

పట్టణంలోనీ శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తన స్వగృహంలో శనివారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్ లో పులివెందుల నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో పాటు ప్రజ లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అక్కడికి వచ్చిన టువంటి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో పాటు ప్రజలు వారి సమస్యలను వినతుల రూపంలో అందజేశారు. ప్రతి ఒక్కరి సమస్యను వినతి రూ పంలో తీసుకున్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆ వినతులను చదువుతూ వారి వారి సమస్య లను అడిగి తెలుసుకున్నారు. అక్కడికక్కడే అధికారులతో ఫోన్ లో మాట్లాడుతూ వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అలాగే అక్కడికి వచ్చిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కూడా ఆయా గ్రామాలలో వారికి ఉన్నటువంటి సమస్యలను గురించి పూర్తిగా ఎమ్మె ల్సీ రాంగోపాల్ రెడ్డి కి వివరించగా ఆయన వారి సమస్యలను పరిష్కరిస్తానని తప్పకుండా ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు జిల్లా పార్లమెంటరీ కార్యదర్శి బొజ్జా మైసురా రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ తూగుట్ల రాఘవ రెడ్డి,తెలుగు యువత నాయకులు వెంకటేశ్వర రెడ్డి, మహేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏడాదిలోనే కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు

**వైసిపి జిల్లా అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి**



**రాజంపేట, జులై5 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే చెడ్డ పేరు తెచ్చుకుందని వైసిపి జిల్లా అధ్యక్షుడు రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి అన్నారు. దేశంలోనే చంద్రబాబు సర్కార్ కు వచ్చినంత చెడ్డపేరు ఎవరికి రాలేదని విమర్శించారు. స్థానిక జేఎంజే కళ్యాణ మండపంలో శనివారం జరిగిన రాజంపేట నియోజకవర్గ కార్యకర్త సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం పై ప్రజావ్యతిరేకతతోనే జగన్ ఎక్కడ ప్రయత్నం వచ్చిన పెద్ద ఎత్తున ప్రజలు తరలివస్తున్నారని జగన్ పై అక్రమ కేసు బనాయించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా పరిశీలకుడు మేయర్ సురేష్ బాబు , రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి , మాజీ ఎంపీపీ భాస్కర్ రెడ్డి ,ఎంపీపీ వీరబల్లి ఎంపీపీ రాజేంద్ర నాథ్ రెడ్డి, ఒంటిమిట్ట వేణుగోపాల్ రెడ్డి ,నందలూరు జెడ్పిటిసి సుబ్బారెడ్డి ,వారితో పాటు ఈ కార్యక్రమంలో వారితో పాటు వివిధ వైఎస్ఆర్సిపి కమిటీ సభ్యులు ,నాయకులు, జెడ్పీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్స్ ,ఎంపీటీసీలు,తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగ పూజా కార్యక్రమాలు

**బద్వేలు, జులై 5, ప్రభాతవార్త**



నియోజకవర్గం గోపవరం మండలం పల్లె రవారి పల్లె గ్రామం లో వెలసిన స్వయంభు లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు ఆషాడమాసం ప్రారంభంతో రెండవ శనివారం స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా వేకువ జామునే స్వామి వారికి అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. తదుపరి స్వామి అమ్మ వారు నెమలి ఈకలు, తమలపాకులు, తులసి, పలు రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు, వచ్చిన భక్తులు మాట్లాడుతూ లక్ష్మీనరసింహస్వామి దర్శించుకోవడం వలన మనం అనుకున్న పనులు కోరిన కోరికలు నెరవేరుతున్నాయని అలాగే స్వామివారి ఆలయంలో ఉన్నంత సేపు మనసు ఎంతో ప్రశాంతత మనశ్శాంతి ఉంటుందని తెలిపారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వారు మాట్లాడుతూ స్వామివారిని దర్శించుకున్నప్పటినుంచి మా ఆర్థిక పరిస్థితులు అలాగే మా కన్స్ట్రక్షన్ సంస్థ అంతా కూడా చాలా మెరుగు పడినది అని గతమూడంటే చాలా మేలు జరిగిందని తెలియజేశారు, స్వాతి నక్షత్రం రోజున స్వామివారిని దర్శించుకోవడం వలన ఋణ విముక్తి కలుగుతుందని ప్రగాఢ నమ్మకం అని వేద పండితులు తెలియజేశారు .అన్నదాన కార్యక్రమం నిర్వహించినవారు బద్వేల్ పట్టణానికి చెందిన ప్రముఖ కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్ నారపురెడ్డి మధుసూదన్ రెడ్డి , సతీమణి లక్ష్మీదేవి లు ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు ,గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు

## ప్రజలకు అవగాహన కల్పించేందుకే తొలిఅడుగు

**ఎమ్మెల్యే షాజహాన్‌బాషా**



ఇంటింటా కార్యక్రమంలో ఎమ్మెల్యే

**మదనపల్లె, జులై 5 ప్రభాతవార్త :**

కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలపై ఇంటింటా ప్రజల వద్దకు వెళ్లి అవగాహన కల్పించేందుకే ప్రభుత్వం సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం చేపట్టిందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శనివారం రూరల్ మండలంలోని సిటిఎం గ్రామ పంచాయతీ పరిధిలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి అధికారులను ఆదేశిస్తూ గ్రామమంతా పర్యటించారు. పలువురు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలను బట్టి గడువులోపు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిరుపేదల సంక్షేమం కోసం సూపర్‌సిక్స్ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. పథకాలతో పాటు పోలవరం, అమరావతి నిర్మాణం వేగవంతంగా నిర్వహిస్తూ భావితరాలకు ఆదర్శనీయమైన రాజధానిని అందించేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ ఏడాది పాలనను గ్రామాల్లో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఇంటింటికి తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన పథకాలపై కరపత్రాల ద్వారా ప్రజలకు వివరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడి తాజ్‌మస్రూన్, కార్యదర్శి రామ్మూర్తి, ఆర్ఐ బాలసుబ్రమణ్యం, నాయకులు రెడ్డిస్వామి, నారాయణ, వెంకటరమణారెడ్డి, నవీన్‌చౌదరి, బెల్లె రెడ్డిప్రసాద్, పోతబోలు సుధాకర్, కప్పల శ్రీరాములు, రఘుపతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్

**కడప జులై 5, ప్రభాతవార్త**



జిల్లావ్యాప్తంగా 18000 కేసులు పరిష్కరించబడినవి. .14,03,00,338/ మొత్తము కక్షిదారులకు చెల్లించడం జరిగినది. ఇంకా కొనసాగుతున్నది."గౌరవ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, న్యూఢిల్లీ మరియు గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ , అమరావతి వారి ఆదేశానుసారంగా గౌరవ జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 05 వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడినది.జిల్లా వ్యాప్తంగా 24 బెంచీలు ఏర్పాటు చేయడం జరిగినది. కడప నందు 6, ప్రొద్దుటూరు నందు 3, రాజంపేట నందు 3, రాయచోటి నందు 3, బద్వేల్ నందు 3, లక్కిరెడ్డిపల్లి, రైల్వే కోడూర్, మైదుకూరు, జమ్మలమడుగు, పులివెందల మరియు కమలాపురం కోర్టుల నందు ఒక్కొక్క బెంచిని ఏర్పాటు చేయడం జరిగినది. జాతీయ లోక్ అదాలత్ లో జిల్లావ్యాప్తంగా 18000 కేసులు పరిష్కరించబడినవి. 14,03,00,338/ మొత్తము కక్షిదారులకు చెల్లించడం జరిగినది. జాతీయ లోక్ అదాలత్ లో న్యాయమూర్తులు మరియు లోక్ అదాలత్ మెంబెర్స్, కక్షిదారులు వారి వారి న్యాయవాదులతో సంప్రదింపులు జరిపి వారి వారి కేసులను పరిష్కరించుకోవడం జరిగినది. మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగినది.జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ అయ్యే విధంగా కృషి చేసినందులకు గాను న్యాయవాదులకు, రెవెన్యూ సిబ్బందికి, పోలీసు అధికారులకు, వైద్య అధికారులకు, పత్రికా సిబ్బందికి, డిస్టిక్ పబ్లిక్ రిలేషన్ అధికారులకు, రవాణాశాఖ అధికారులకు, ఇన్సూరెన్స్ అధికారులకు, బ్యాంకు అధికారులకు, చిట్ ఫండ్ అధికారులకు, లేబర్ డిపార్ట్మెంట్ అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి, బిఎస్ఎన్ఎల్ అధికారులకు, ఏపీఎస్పీడీసీఎల్ అధికారులకు, పత్రికా విలేకరులకు, ఆల్ ఇండియా రేడియో కడప వారికి, రవాణాశాఖ అధికారులకు, ఎక్సైజ్ అధికారులకు, రైల్వే శాఖ అధికారులకు, అడ్వకేట్ క్లర్కు లకు, అగ్రికల్చరల్ అధికారులకు మరియు మిగతా శాఖల అందరికీ డాక్టర్ సి.యామిని, అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప మరియు ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీకంసీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటం మానుకోవాలి

**కడప కార్పొరేషన్, జూలై 5 ప్రభాతవార్త:**

కడపలోని డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్శిటీ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటం మానుకోవాలని, వర్శిటీకి తక్షణమే కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అనుమతులు లభించేలా చూడాలని వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు దేవిరెడ్డి ఆదిత్య డిమాండ్‌చేశారు. కడప నగర శివార్లలోని డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్శిటీలో విద్యార్థులు చేస్తున్న ఆందోళనకు వైఎస్సార్ సీపీ యువజన విభాగం నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా దేవిరెడ్డి ఆదిత్య మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును ఆకాంక్షిస్తూ.. అప్పటి సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోనే మొదటి సారిగా 2020 లో కడపలో డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్శిటీని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. అంతేకాకుండా ఈ యూనివర్శిటీకి శాశ్వత భవనాలు ఉండాలన్న ఉద్దేశ్యంతో పెండ్లిమర్రి మండలం గంగన్నపల్లె వద్ద స్థలాన్ని కేటాయించారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం వైఎస్సార్ పేరు ఉందని భావిస్తూ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా అనుమతులు మంజూరు చేయడం లేదన్నారు. ఇక్కడ వర్శిటీకి తాత్కాలిక వీసీ, రిజిస్ట్రార్, లెక్చరర్ లేరన్నారు. గత జగన్ ప్రభుత్వం138 మంది నియమించిన జారీ చేసిన జీఓను కోర్టులో వేసి స్టే తీసుకు రావడం దారుణమన్నారు. గత మూడు రోజులుగా విద్యార్థులు, విద్యార్థి సంఘాలు ఆందోళనలు నిర్వహిస్తున్నా కనీసం వీసీకిగానీ, కూటమి ప్రబుత్వం చీమకుటినట్లు లేదన్నారు. రాష్ట్రంలో సగం యూనివర్శిటీలకు వీసీలను నియమించుకోలేని స్థితిలో విద్యాశాఖ ఉందన్నారు. వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్శిటీ విద్యార్థులు కోరుతున్న విధంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలన్నారు. యూనివర్శిటీని రద్దుకు పాల్పడిన, లేదా ఇక్కడినుంచి తరలించాలని చూసిన ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులతో పాటు, వైసీపీ యువజన విభాగం ప్రతినిధులు పాల్గొన్నారు.



## పైథాన్ ప్రోగ్రామింగ్‌పై అధ్యాపకులకు పట్టు లభిస్తే విద్యార్థులకు బలమైన పునాది



**రాజంపేట, జూలై5 ప్రభాతవార్త**

వెబ్ డెవలప్మెంట్, డేటా సైన్స్, మిషన్ లెర్నింగ్ ,స్క్రిప్టింగ్ లో కీలకమైన పైథాన్ ప్రోగ్రాం పై అధ్యాపకులకు పట్టు లభిస్తే విద్యార్థులకు బ్రహ్మాండంగా బోధన చేయవచ్చని, తద్వారా ఇంజనీరింగ్ విద్యార్థులకు బలమైన పునాది ఏర్పడుతుందని ఐటీ కన్సల్టెంట్ భాను పవన్ సాయి అన్నారు.అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో పైథాన్ ప్రోగ్రామింగ్‌పై 8రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం శనివారం ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అన్నమాచార్య యూనివర్సిటీలో అధ్యాపకులకు బోధన ప్రమాణాలు పెంపొందించేందుకు పైథాన్ ప్రోగ్రాం పై శిక్షణ మంచి నిర్ణయం అన్నారు.అన్నమాచార్య విశ్వవిద్యాలయంలోని ఈఈఈ, ఈసిఈ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రోగ్రామింగ్ ప్రాముఖ్యత, రియల్ టైమ్ అప్లికేషన్లు, కోడింగ్ నైపుణ్యంపై విలువైన సమాచారాన్ని పంచుకున్నారు. ప్రిన్సిపాల్ డా. ఎస్.ఎం.వి. నారాయణ మాట్లాడుతూ,"ఇలాంటి ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలు అధ్యాపకులకు పరిశోధనాత్మక దృష్టిని కలిగించడంతో పాటు విద్యార్థులకు నూతనాంశాలను బోధించేందుకు బలమైన పునాదిని కలిగిస్తాయన్నారు. రిజిస్ట్రార్ డా. ఎన్. మల్లికార్జునరావు మాట్లాడుతూ కోడింగ్ నైపుణ్యం పెరిగిన అధ్యాపకులు, విద్యార్థులకు ప్రోగ్రామింగ్ నేర్పడంలో మరింత చొరవ చూపగలుగుతారన్నారు. అనంతరం కన్సల్టెంట్ భానుపవన్ సాయికి కార్యక్రమ ముగింపు సందర్భంగా ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డా. పద్మలలిత, డా. చి. నాగరాజు, డా. పి.బి. చెన్నయ్య, డా. జె. చిన్నబాబు, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు డా. ఎస్. శారదా, డా. సి. వెంకటేశ్ , డా. సూర్య ప్రకాశ్ పాల్గొన్నారు.

## రేపు మారెమ్మ దేవత మహోత్సవ కార్యక్రమం

**లక్కిరెడ్డిపల్లి; జూలై 5 ప్రభాతవార్త**

మండలంలోని మద్దిరేవుల గ్రామం వంకగడ్డ రాచపల్లి సమీపంలో వెలసిన శ్రీ మారెమ్మ దేవత 7 వ వార్షికోత్సవం ను రేపు గ్రామస్తులు, భక్తుల నడుమ ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. కుర్నూతల అగ్రహారం కి చెందిన వెంకట్ నారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో ఉదయం వార్షికోత్సవ పూజలు, హోమం, ఉంజల్ సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం భక్తులకు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని భక్తులు, మహిళలు, గ్రామస్తులు హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ నిర్వహాలు తెలిపారు.

## పథకాల వారధి కూటమి ప్రభుత్వం



**బద్వేలు, జులై 5, ప్రభాతవార్త**

సంక్షేమ సారధి..... పథకాల వారధి కూటమి ప్రభుత్వమని, తమది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి రితేష్ రెడ్డి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమం బద్వేల్ మున్సిపాలిటీలోని 23 వ వార్డ్ రామాంజనేయ నగర్ లో ఇంటింటికి వెళ్లి అభివృద్ధి పథకాలపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ సంక్షేమం, అభివృద్ధి ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందే విషయంలో ఎలాంటి లోపం లేకుండా ముఖ్యమంత్రి చర్యలు చేపడుతున్నారన్నారు. అధికా తల్లివందనం పథకం కింద ఇంట్లో ఎంత మంది చదువుకుంటే అంతమందికి పాఠశాలలు తెరిచే సమయానికి డబ్బులు ఇవ్వటంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందంగా వున్నారని తెలిపారు. వైసిపి నాయకులకు దోచు కావడమే తెలుసునని, వైసిపి నాయకులు చెప్పే దానికి చేసే దానికి పొంతన ఉండదన్నారు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు బొజ్జ రోశన్న, బిగ్‌బాస్, నరసింహనాయుడు, పటాల నాగభూషణం, తుడిమెల్ల వెంకట సుబ్బయ్య, షరీఫ్, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్టరిత్యా నేరం



**సుండుపల్లె, జూలై05, ప్రభాత్ వార్త:**

మండలం పరిధి లోని కస్తూరి భా గాంధీ గురుకుల పాఠశాల మరియు కళాశాల, ఎం .ఎన్.ఆర్ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల ల యందు బాల్య వివాహాలు, లైంగిక వే దింపులు, అక్రమ రవాణాల పైన అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పిల్లలరక్షణ, సి పి ఓ రామలక్ష్మి మాట్లాడు తూ బాల్య వివాహం చేయడం నేరం అని, వారికి సహకరించిన తల్లితండ్రులు పైన, పెద్ద మనుషుల పైన, చివరికి పురోహితుని పైన లక్ష రూపాయలు జరిమానా తో పాటు రెండు సంవత్సరాలు జైలు శిక్ష పడుతుందని వివరించారు. అనంతరం రెడ్స్ సంస్థ కో ఆర్డినేటర్ రవీంద్ర నాథ్ మాట్లాడు తూ బాల్య వివాహం చేయడం వలన వారికి కలిగే సంతానం బలహీనంగా పుట్టడం, అంగవికలులు గా పుట్టడం, వ్యాధి నిరోధక శక్తీ తగ్గడం, అలాగే పిల్లలను బడిలో గాని, ఇతర ప్రదేశ్ లలో గాని వే దించడం, పిల్లలు ను వారికి తెలియ కుండా ఇతర ప్రదేశాలకు తరలించిపనులు చేయించడం, వే దించడం వంటివి చేయరాదనీ, అలా ఎక్కడైనా జరిగినా, సమాచారం అందినా 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి చెప్పాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతారని వివరించారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ లు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుల కార్యకర్తల మనోభావాలు దెబ్బతిస్తే కఠిన చర్యలు..

**సుండుపల్లె, జూలై 05, ప్రభాతవార్త:**

సోషల్ మీడియాలో టిడిపి పార్టీ నాయకులపై తప్పుడు ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని సుండుపల్లె ఎస్సై ముత్యాల శ్రీనివాసులు తెలిపారు. కొందరు వ్యక్తులు టిడిపి జిల్లా నాయకులు మరియు మండల నాయకులపై వాట్సప్ గ్రూపులలో అసభ్యకర పోస్టులు పెట్టిన ముగ్గురు వ్యక్తులపై టిడిపి మండల అధ్యక్షుడు కళ్ళే రెడ్డప్ప శనివారం ఎస్సై ముత్యాల శ్రీనివాసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టిడిపి పార్టీకి చెందిన నాయకులు మరియు కార్యకర్తల మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యవహరించడం హేయమైన చర్య అని, ఇలాంటి సంఘటనలను ఉపేక్షించేది లేదని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా వారిపై పోలీసులు స్పందించి శాఖాపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలన్నారు. టిడిపి మండల అధ్యక్షుడు కల్లేరెడ్డప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై ముత్యాల శ్రీనివాస్ తెలిపారు.

## గ్రామాలు పరిశుభ్రంగా పెట్టుకోండి




**సిద్దవటం జూలై 5 ప్రభాతవార్త**

గ్రామాన్ని పరిశుభ్రంగా పెట్టుకునే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని గ్రామ ప్రజలకు అవగాహన నిర్వహించారు మండలంలోని భాకరాపేట గ్రామంలో శనివారం ఎంపీడీవో ఫణి రాజకుమారి మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా పెట్టుకునే బాధ్యత ప్రతి ఒక్కల పైన ఉందని గ్రామం పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటామని చిరు దుకాణాల వ్యాపారస్తులు ప్లాస్టిక్, వంటి పదార్థాలు డస్ట్ పిన్ లో వేసి గ్రామంలోకి వచ్చే గ్రీన్ అంబాసిడర్ వాహనం, లో వెయ్యాలని ఆమె సూచించారు శివునిపల్లి, మిట్టపల్లి, పేదయ్య గారి పల్లె బాకరాపేట గ్రామాల్లో పరిశుభ్రతను పాటించే విధంగా బ్లీచింగ్ చల్లడం ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించామని ఎంపీడీవో ఫణి రాజకుమారి తెలిపారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ పంచాయతీ సెక్రెటరీ సంధ్య, హరిత రాయబారులు పాల్గొన్నారు.

## నిలిచిన మురికి నీటిని తొలగించండి



**ప్రొద్దుటూరు అర్బన్, జూలై 5 ప్రభాతవార్త :**

మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు ఆదర్శనగర్ దళిత వారిపట్ల మున్సిపల్ అధికారుల చిన్న చూపు తగదని దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఆదర్శ కాలనీలోని నరసింహాస్వామి ఆలయం వద్ద గత కొన్ని నెలలుగా రోడు పై మురికి నీరు నిలుస్తుండటంతో శనివారం దళిత సంఘాల నాయకులు నీటిలో నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు యల్లయ్య మాదిగ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంగం రాష్ట్ర అధ్యక్షుడు రాజా మాట్లాడుతూ ఆదర్శ కాలనీ మున్సిపాలిటీకి ఉండటంతో ప్రాంత అభివృద్ధిపై మున్సిపల్ అధికారులు దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. ఈ రోడ్డులో ఇనేక మంది వెళుతుంటారని రోడ్డు పక్కనే ఉన్న లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి భక్తులు నిత్యం వస్తుంటారని రోడ్డు పై నిలిచిన నీటితో ప్రజలు మురికినీటిలోనే వెళ్తున్నారన్నారు. మురికినీటివల్ల దుర్వాసన రావడంతో పాటు దోమలవల్ల ఇబ్బంది పడుతున్నారన్నారు. విష పురుగులు సంచరిస్తుండటంతో ప్రజలందరు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. మురికినీటి సమస్య గురించి స్థానిక కౌన్సిలర్ కు తెలియజేస్తే ఆయన మోటాల్ ద్వారా మురికినీటిని పంపింగ్ చేసినప్పటికీ మురికినీరు సమస్య పరిష్కారం కాలేదన్నారు. మున్సిపల్ కమిషనర్ ఈ ప్రాంతంలో రెండుసార్లు పరిశీలించినా మురికి నీటి సమస్య పరిష్కారం కాలేదన్నారు. మురికినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సోమవారం మున్సిప కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామన్నారు. నరసింహస్వామి ఆలయ పూజారి నరసింహస్వామి మాట్లాడుతూ ప్రతినెల స్వాతి నక్షత్రం రోజు ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని అయితే రోడ్డుపై మురుగు నీటి నిలుస్తుండటంతో గత కొన్ని నెలలుగా అన్నిదాన కార్యక్రమం చేయడం కుదరలేదన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గౌరవాధ్యక్షుడు అవుల రాజా, నరసింహ, నారాయణ, బాబు, కవినయ్ కుమార్, మత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి విష్ణుమూర్తి యోగ నిద్ర సమయం

**నేడు తొలి ఏకాదశి పర్వదినం**

**ప్రొద్దుటూరు అర్బన్, జులై 5, ప్రభాతవార్త :**

హిందూ మతంలో తొలి ఏకాదశి ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉంది. విశ్వ సృష్టికర్త అయిన శ్రీ మహా విష్ణువు క్షీరసాగరం లో నాలుగు నెలలు యోగ నిద్రలోకి వెళ్ళే పవిత్ర దినం. చాతుర్మాసం ప్రారంభం అయిన ఈ రోజు నుంచి నాలుగు నెలల పాటు వివాహం, గృహప్రవేశం సహా ఏ ఇతర శుభ కార్యాలు నిర్వహించరు. ఈ పవిత్ర సందర్భంగా పొరపాటున కూడా చేయకూడని కొన్ని పనులు ఉన్నాయి. తెలిసి తెలియక చేసే పనుల వలన పాపానికి గురవుతాడు. జీవితంలో ఇబ్బందులను ఎదుర్కోవలసి రావచ్చు. కనుక ఈ రోజు తొలి ఏకాదశి రోజున చేయకూడని పనులు ఏమిటో తెలుసుకుందాం.

**తొలి ఏకాదశి నాడు పొరపాటున కూడా ఈ పనులు చేయకండి**

అన్నం, మాంసాహారం తినకండి. తొలి ఏకాదశి రోజున అన్నం తినడం పూర్తిగా నిషిద్ధం. మత విశ్వాసాల ప్రకారం ఈ రోజున అన్నం తినడం వల్ల తదుపరి జన్మలో ఒక క్రిమిగా జన్మిస్తారు. అలాగే వెల్లుల్లి, ఉల్లిపాయ, మాంసం, మద్యం వంటి తామస ఆహారాన్ని తినకూడదు. ఈ ఉపవాసం విష్ణువుకు అంకితం చేయబడింది. కనుక సాత్విక ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి.

తులసి దళాలను కోయవద్దు ఏకాదశి నాడు తులసి ఆకులు కోయడం అశుభకార్యంగా భావిస్తారు. తులసి విష్ణువుకు చాలా ప్రియమైనది. అందుకనే తులసిని విష్ణు ప్రియ అని కూడా పిలుస్తారు. ఈ రోజున తులసి మొక్కను తాకడం లేదా దాని దళాలను కోయవద్దు. విష్ణు పూజకు తులసి దళాలను అవసరమైతే... వాటిని ఒక రోజు ముందుగానే కోయాలి. జుట్టు, గోర్లు కత్తిరించడం, షేవింగ్ చేయడం తొలి ఏకాదశి రోజున జుట్టు కత్తిరించుకోవడం, గోళ్లు కత్తిరించుకోవడం, గడ్డం చేసుకోవడం నిషిద్ధం. తొలి ఏకాదశి రోజున ఇలా చేయడం వల్ల ఇంట్లో పేదరికం నెలకొంటుంది. అశుభ ఫలితాలు వస్తాయి. గొడవ పడడం, దుర్భాషను ఉపయోగించడం ఈ పవిత్ర రోజున పొరపాటున కూడా ఇతరులతో కొట్లాకు వెళ్ళవద్దు. వివాదాలకు దూరంగా ఉండండి. దుర్భాషని ఉపయోగించవద్దు. మనస్సు, మాట, చర్యలో స్వచ్ఛతను కాపాడుకోవడం ముఖ్యం. ఈ రోజు శాంతం, మనసుని ప్రశాంతంగా ఉంచుకోండి. కోపాన్ని నియంత్రించుకోండి.

**పగలు నిద్రపోవద్దు:**

ఏకాదశి నాడు పగలు నిద్రపోవడం నిషిద్ధమని భావిస్తారు. ఈ రోజున విష్ణువును పూజించడంతో పాటు భజనలు, కీర్తనలు పాడటంలో సమయం గడపాలి. వీలైతే రాత్రి నిద్రపోకుండా జాగరణ చేస్తూ దేవుడిని స్మరించుకోండి. ఇతరులను అవమానించవద్దు, లేదా చెడుగా భావించవద్దు తొలి ఏకాదశి రోజున పొరపాటున కూడా ఇతరులను అవమానించడం లేదా వారి గురించి చెడుగా ఆలోచించవద్దు. మనస్సులో ఇతరుల పట్ల ద్వేషం లేదా ప్రతికూల ఆలోచనలు చేయవద్దు. దానధర్మాలు చేయండి. అందరి పట్ల దయతో ఉండండి.

**దానం ఇస్తే నిరాకరించవద్దు :**

ఈ రోజున చేసే దానానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఎవరైనా మీకు దానం ఇస్తుంటే... దానిని సంతోషంగా స్వీకరించండి. దానం స్వీకరించడానికి నిరాకరించడం వల్ల పాపం కలుగుతుంది. అదే సమయంలో మీ సామర్థం మేరకు దానం చేయండి.

**తొలి ఏకాదశి నాడు ఏమి చేయాలంటే :**

తొలి ఏకాదశి రోజున తెల్లవారుజామున నిద్రలేచి స్నానం చేసి శుభ్రమైన బట్టలు ధరించండి. తరువాత విష్ణువు విగ్రహాన్ని ప్రతిష్టించి ఆయనను పూజించండి. విష్ణు సహస్రనామ పారాయణం చేసి "ఓం నమో భగవతే వాసుదేవాయ" అనే మంత్రాన్ని జపించండి. పండ్లు, పువ్వులు, స్వీట్లు, పంచామృతాన్ని అందించండి. బ్రాహ్మణులకు, పేదలకు దానం చేయండి. ఏకాదశి ఉపవాసం ఉండి సాత్విక ఆహారం తీసుకోండి. ఏకాదశి రోజున సానుకూల ఆలోచనలను మనస్సులో ఉంచుకుని ఆధ్యాత్మిక పనిలో నిమగ్నమై ఉండండి.

**తొలి ఏకాదశి ప్రాముఖ్యత :..**

తొలి ఏకాదశిని"దేవశయన ఏకాదశి ,"పద్మ ఏకాదశి అని కూడా పిలుస్తారు. ఈ రోజున, విష్ణువు క్షీర సాగరంలో యోగ నిద్రలోకి ప్రవేశిస్తాడు. కార్తీక మాసంలోని శుక్ల ఏకాదశి (ప్రబోధిని ఏకాదశి) వరకు యోగ నిద్రలో ఉంటాడు. ఈ కాలాన్ని చాతుర్మాసం అంటారు. ఈ సమయం ఆధ్యాత్మిక సాధన, నిగ్రహం సమయం. ఈ కాలంలో వివాహం, గృహప్రవేశం వంటి శుభ కార్యాలు నిషిద్ధంగా భావిస్తారు.